తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | గురువారం-10- జూలై - 2025 | సంపుటి : 3 | సంచిక : 44 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in



# కెసిఆర్,జగన్ అనుబంధంతో తెలంగాణకు తీరని నష్టం

- కృష్ణా,గోదావరి నదీజలాలపై రాష్ట్ర హక్కులను ఎట్టి పరిస్థితుల్లోనూ తాకట్టు పెట్టబోం
- తెలంగాణ నీటి హక్కులపై రాజీ లేదు పడేధీ లేదు
- సీమాంధ్ర పాలకుల కంటే వెయ్యి రేట్లు కెసిఆర్ ద్రోహం
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి




**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**
తెలంగాణకు చెందిన కృష్ణా, గోదావరి నదీజలాలపై రాష్ట్ర హక్కులను ఎట్టి పరిస్థితుల్లోనూ తాకట్టు పెట్టబోమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. జ్యోతీరావు పులే ప్రజాభవన్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "ప్రజల హక్కుల విషయంలో దేవుడే ఎదురుగా వచ్చినా కూడా తెలంగాణ తరఫున నిలబడతాం. రాష్ట్ర హక్కుల విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు" అని తెలిపారు.

2లో..

# అభివృద్ధిలో కీలక పాత్ర కలెక్టర్లదే

- మైనింగ్ ద్వారా వచ్చే ప్రతి పైసకు అకౌంటబిలిటీ ఉంటుంది
- మైనింగ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయం పెరుగుతోంది
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**ఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు:**
ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీసుకున్న చర్యల ద్వారా మైనింగ్ ప్రక్రియ మొత్తం పారదర్శకంగా జరుగుతోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మైనింగ్ ద్వారా వచ్చే ప్రతి పైసకు అకౌంటబిలిటీ ఉంటుందని ఉద్ఘాటించారు. గతంలో ఇల్లీగల్ మైనింగ్ జరిగేదని విమర్శించారు. ఇవాళ (బుధవారం) ఢిల్లీలో డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఈ వర్క్‌షాప్‌లో దేశవ్యాప్తంగా గనులు ఉన్న జిల్లాల కలెక్టర్లు, ఆయా రాష్ట్రాల గనుల శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు.

2లో..



# హైదరాబాద్‌లో కల్తీ కల్లు కలకలం



- కల్తీ కల్లు ఘటన.. మూడు కల్లు కాంపౌండ్ పై కేసు నమోదు
- కూకట్‌పల్లిలో మంగళవారం రాత్రి కల్తీ కల్లు కారణంగా 19 మంది అస్వస్థతకు గురయ్యారు. ఇది గమనించిన అధికారులు వారిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు.

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**
హైదరాబాద్ నగరంలో కల్తీ కల్లు ఘటన కలకలం రేపింది.. ఈ ఘటనలో మృతుల సంఖ్య రెండుకు చేరింది. కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనపై సర్కార్ సీరియస్ అయింది..

మిగతా 2లో..

# ఇక ఆ కార్మికుల ఆచూకీ లభించడం అసాధ్యం

- సిగాచి పరిశ్రమ పేలుడు ఘటనపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

**సంగారెడ్డి, తెలంగాణ ముచ్చట్లు:**
సిగాచి పరిశ్రమ పేలుడు ఘటనలో ఆచూకీ లభించని ఎనిమిది మంది కార్మికులపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ ఇవాళ (బుధవారం) ఓ ప్రకటన విడుదల చేశారు. ఇక ఎనిమిది మంది కార్మికుల ఆచూకీ లభించడం అసాధ్యమని అధికారులు తేల్చివేశారు.

2లో..




# సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తిపై స్పందించిన జేపీ నడ్డా

- తెలంగాణకు అవసరమైన యూరియా సరఫరాకు జేపీ నడ్డా హామీ
- ఎరువుల సరఫరాకు మంత్రి జేపీ నడ్డా ఆదేశాలు
- యూరియా వాడకం 21 శాతం పెరగడంపై కేంద్రం ఆందోళన
- ఎరువులు పక్కదారి పట్టకుండా చూడాలని అధికారులకు సూచన
- సేంద్రియ సాగుకు 'ప్రణామ్' పథకం ద్వారా ప్రోత్సాహం
- కేంద్రమంత్రి జేపీ నడ్డా..

**ఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు:**
ఖరీఫ్ సీజన్‌లో తమ రాష్ట్రంలో యూరియాకు గరిష్టంగా డిమాండ్ ఉంటుందంటూ కేంద్రమంత్రి జేపీ నడ్డాకి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఖరీఫ్ సీజన్‌లో సరిపడా యూరియా తెలంగాణకు కేంద్రప్రభుత్వం ఇవ్వాలని రేవంత్‌రెడ్డి కోరారు. అయితే సీఎం విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్నామని తెలిపారు.

మిగతా 2లో..






# ఆ ఉద్యోగాలపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**
కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో నియామకం చేసిన కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలపై సమీక్షించాలని ఈ మేరకు రేవంత్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ శాఖలు, కార్పొరేషన్లు, పీఎస్‌యూలు ,స్థానిక సంస్థలు, సొసైటీలు, విశ్వవిద్యాలయాలు, సంస్థల్లో కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ పోస్టుల నియామకాలపై సమీక్షకు ఓ కమిటీని ఏర్పాటు చేసింది తెలంగాణ ప్రభుత్వం. ఈ కమిటీలో రిటైర్డ్ సీఎస్ ఏ.శాంతికుమారి, రిటైర్డ్ ఐఏఎస్ ఎన్.శివశంకర్, ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఐఏఎస్ అధికారి రఘునందన్ రావు ఉన్నారు. మంజూరు చేయబడిన పోస్టులు, వాటి కొనసాగింపు, కొత్త ఆంక్షలు, సవరణలపై ఈ కమిటీ అధ్యయనం చేయనుంది. శాఖా కార్యదర్శులు, విభాగాల అధిపతులతో సంప్రదించి సమగ్ర అధ్యయనం చేసి తెలంగాణ ప్రభుత్వానికి తుది నివేదికను ఈ కమిటీ ఇవ్వనుంది.

# హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు అరెస్ట్

- హెచ్‌సీఏ వ్యవహారంలో సీఐడీ చర్యలు
- జగన్మోహన్‌రావుతో పాటు మరో వ్యక్తి అరెస్టు
- విజిలెన్స్ నివేదిక ఆధారంగా ఇటీవల సీఐడీ కేసు నమోదు



**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**
హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు అరెస్ట్ అయ్యారు. సన్‌రైజర్స్ హైదరాబాద్, హెచ్‌సీఏ వ్యవహారంలో సీఐడీ చర్యలు చేపట్టింది. జగన్మోహన్‌రావుతో పాటు మరో వ్యక్తిని సీఐడీ అరెస్టు చేసింది. ఐపీఎల్ టికెట్ల వ్యవహారంలో వచ్చిన ఆరోపణలపై విచారణ చేపట్టిన సీఐడీ అధికారులు.. తాజాగా ఇద్దరిని అరెస్ట్ చేశారు. విజిలెన్స్ నివేదిక ఆధారంగా ఇటీవల కేసు సీఐడీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. గత ఐపీఎల్ సీజన్‌లో ఎస్ఆర్‌హెచ్ హెచ్‌సీఏ మధ్య టికెట్ల వివాదం చెలరేగింది. మ్యాచ్ టికెట్లు కేటాయించలేదంటూ కార్పొరేట్ బాక్స్‌కు హెచ్‌సీఏ తాళం వేసింది.

3లో..

# విద్యార్థులకు కడుపునిండా అన్నం పెట్టలేని సీఎం రేవంత్ రెడ్డి

- ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం కూడా అందించలేని దుస్థితి
- మూడు నెలలుగా భోజన బిల్లులు చెల్లించలేని ప్రభుత్వం
- విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తానని కోతలు కోసే రేవంత్ రెడ్డీ



**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**
విజన్ 2047 గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. 20 నెలల పాలనలో విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని మండిపడ్డారు.

2లో..

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లిపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# అభివృద్ధిలో కీలక పాత్ర కలెక్టర్లదే

(మొదటి పేజీ తరువాయి)

మైనింగ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయం పెరుగుతోందని చెప్పుకొచ్చారు. మైనింగ్ మంత్రిత్వ శాఖ ద్వారా డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ ఏర్పాటు చేశామని వెల్లడిరచారు. డిస్టిక్ మినరల్ ఫౌండేషన్‌కు వచ్చే ఫండ్ మైనింగ్ ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి కోసం ఉపయోగిస్తామని వివరించారు. డిస్టిక్ మైనింగ్ ఫౌండేషన్‌కు కలెక్టర్లు చైర్మన్లుగా వ్యవహారిస్తారని తెలిపారు కిషన్‌రెడ్డి. మూడు రోజుల క్రితం వరకు తెలంగాణలో కూడా మంత్రులే డిస్టిక్ మైనింగ్ ఫౌండేషన్‌కు చైర్మన్లుగా ఉండేవారని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం డిస్టిక్ మైనింగ్ ఫౌండేషన్‌కు కలెక్టర్లను చైర్మన్లుగా నియమిస్తూ ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. డీఎంఎఫ్‌లో ఎమ్మెల్యేలు, ఎంపీలు భాగస్వాములుగా ఉంటారని స్పష్టం చేశారు. మైనింగ్ ప్రాంతాల అభివృద్ధిలో కీలక పాత్ర కలెక్టర్లదేనని ఉద్ఘాటించారు. డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ స్థాపించి పదేళ్లు అయ్యిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.



# కెసిఆర్,జగన్ అనుబంధంతో తెలంగాణకు తీరని నష్టం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కృష్ణా-గోదావరి నదీజలాల వినియోగం, వివాదాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించారు. సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, అధికారులతో పాటు వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి మాట్లాడుతూ, నదీజలాల కేటాయింపుల్లో తెలంగాణ హక్కులపై శాసన సభలో సమగ్ర చర్చ అవసరమని తెలిపారు. ప్రభుత్వం తీసుకోబోయే చర్యలపై పాలసీ డాక్యుమెంట్‌ను సభ ముందుకు తీసుకురావాలని చెప్పారు. స్పీకర్ అనుమతితో నిపుణుల సమక్షంలో చర్చ జరిపేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.

అలాగే, కేంద్ర ప్రభుత్వం, సంబంధిత సంస్థల ముందూ తెలంగాణ హక్కుల విషయంలో వాదనలు వినిపించడంతో పాటు న్యాయస్థానాల్లోనూ పోరాటం కొనసాగుతోందని తెలిపారు. నీటి పారుదల శాఖ మంత్రి స్వయంగా ఈ వ్యవహారంపై సమన్వయం చేస్తున్నారని పేర్కొన్నారు.

నికర జలాల్లోనే ముందుగా వాటా నిర్ణయించాలి అని చెప్పిన ముఖ్యమంత్రి, వరద జలాలను వినియోగించుకుంటామని ఆంధ్రప్రదేశ్ చేస్తున్న వాదనను తోసిపుచ్చారు. ముందుగా తెలంగాణకు నికర వాటా స్పష్టంగా కేటాయించిన తర్వాతే మిగిలిన జలాలపై రెండు రాష్ట్రాలకూ వాటాలు నిర్ణయించాలన్నారు.

తెలంగాణ ఏర్పాటైన తర్వాత పెండింగ్ ప్రాజెక్టులపై నిర్లక్ష్యం వల్ల రాష్ట్రానికి నష్టం జరిగిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టుల్లో బీమా, నెట్టెంపాడు, ఎస్‌ఎల్ బీసీ పూర్తికాకపోవడం వల్ల అన్యాయం జరిగిందన్నారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును తుమ్మడిహెట్టి నుంచి మేడిగడ్డకు మారుస్తూ తీసుకున్న నిర్ణయాల వల్ల ఆయకట్టులు తొలగి నష్టం ఏర్పడిందని వివరించారు.

పురాతన ప్రభుత్వంలో 54 లక్షల ఎకరాలకు నీరు అందించేందుకు రూ.93 వేలు ఎకరాకు ఖర్చు అయ్యిందని, అదే రాష్ట్ర విభజన తర్వాత 15 లక్షల ఎకరాలకు రూ.11.47 లక్షలు ఎకరాకు ఖర్చవడం స్పష్టంగా తేడా చూపిస్తోందని చెప్పారు. ప్రజలకు వాస్తవాలు తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మరిచే ప్రసక్తే లేదన్నారు. ఈ సందర్భంగా సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చిన నీటి పారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ముఖ్యమంత్రి అభినందించారు.





## తెలంగాణలో రెండురోజులు వానలు

**హైదరాబాద్ సహా 18 జిల్లాలకు ఎల్లో అలెర్ట్**

తెలంగాణలో రాగల రెండు రోజులు పలు జిల్లాల్లో వర్షా లు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షా లు కురుస్తాయని హెచ్చరించింది. ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, జిల్లాల్లో అక్కడ్కడ భారీ వర్షా లు కురుస్తాయని పేర్కొంది. మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో వానలు పడే అవకాశం ఉందని చెప్పింది. గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో వానలు పడే అవకాశం ఉందని వాతావరణశాఖ వివరించింది.

# హైదరాబాద్‌లో కల్తీ కల్లు కలకలం

(మొదటి పేజీ తరువాయి)


మూడు కల్లు కాంపౌండ్లు సీజ్ చేసిన ఎక్సైజ్ పోలీసులు.. ఐదుగురిని అరెస్ట్ చేసి విచారణ జరుపుతున్నారు. కూకట్‌పల్లి సర్దార్ పటేల్ నగర్, ఇంద్రహిల్స్, కె.పి.హెచ్.బి ఉషా ముళ్లపూడి రోడ్డులోని కల్లు కాంపౌండ్‌ల లోకల్లు తాగి దాదాపు 20మందికిపైగా అస్వస్థతకు గురయ్యారు. నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సీతారాం అనే వ్యక్తి మృతి చెందాడు. గాంధీలో చికిత్స పొందుతూ.. స్వరూప అనే మహిళ చనిపోయింది. కల్తీ కల్లు ఘటనలో హైదర్‌నగర్‌లో మరో ఇద్దరికి అస్వస్థతగురయ్యారు. జగన్, లక్ష్మమ్మ అనే ఇద్దరికి వాంతులు, విరేచనాలవ్వడంతో ఆస్పత్రికి తరలించారు. నిమ్స్ ఆస్పత్రిలో కల్తీ కల్లు బాధితులను పరామర్శించారు ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు. ఘటన జరిగిన వెంటనే వేగంగా స్పందించి.. అందరినీ హాస్పిటల్‌స్‌కు తరలించామన్నారు. కల్తీ కల్లుతో 19మంది అస్వస్థతకు గురయ్యారని.. వారందరి ఆరోగ్యం నిలకడగా ఉందన్నారు.వాస్తవానికి కల్లు అనగానే పల్లెటూళ్లు గుర్తుకొస్తాయి. తాటి, ఈత చెట్ల నుంచి వచ్చే కల్లు ప్రజలు తాగి ఆస్వాదిస్తుంటారు, కల్లుతాగితే మంచిదని కూడా కొంతమంది చెబుతుంటారు. పల్లెల్లో సరే.. పొట్టకూటి కోసం పట్టణాలకు వచ్చిన వారి కోసం నగరాల్లో కల్లు కాంపౌండ్లు వెలిశాయి. నగర శివారు ప్రాంతాల నుంచి కల్లు సేకరించి ఆయా ప్రాంతాల్లో విక్రయిస్తారు. అయితే కల్లు కాంపౌండ్ నిర్వాహకుల కాసుల కక్కుర్తి కల్తీ కల్లు దారుణాలకు కారణమవుతోంది. సాధారణంగా చెట్టు నుంచి తీసిన కల్లు మంచిది.. కానీ కృత్రిమంగా తయారు చేసిన, రసాయనాలు కలిపిన కల్లు ప్రజల ప్రాణాలను తీస్తున్నాయి.సాధారణంగా కల్లును పలచగా చేసి ఎక్కువ క్వాంటిటీ కోసం నీళ్లను విరివిగా కలుపుతారు. వాటర్ మిక్స్ చేసినంత వరకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. కానీ కొంతమంది కక్కుర్తితో ప్రమాదకర, నిషేధిత రసాయనాలు కలుపుతున్నారు. టేస్ట్ కోసం.. కల్లు తాగే వారికి ఎక్కువ కిక్కు ఇచ్చేందుకు ఇలాంటి కల్లు కల్తీ చేస్తూ ప్రయోగాలు చేస్తున్నారు. కల్తీ కల్లులో అల్ప్రజోలం, క్లోరోహైడ్రేట్, డయాజెపామ్ వంటి మత్తు పదార్థాలు మిక్స్ చేస్తున్నారు. ఇలాంటివి మిక్స్ చేస్తే కల్లు తాగిన వారి ఆరోగ్యం పాడవుతుంది. ముఖ్యంగా మోతాదుకు మించి రసాయనాలు కలిపినప్పుడు కల్లు తాగిన బాధితులు వాంతులు, విరేచనాలతో తీవ్రఇబ్బందులు పడుతూ అస్వస్థతకు గురవుతారు. కొన్ని సందర్భాల్లో కిడ్నీలపై ప్రభావం పడి మరణిస్తారు. కల్తీ కల్లు బాధితుల్లో ఎక్కువ మందికి నరాలపై తీవ్రప్రభావం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు.



## ఇక ఆ కార్మికుల ఆచూకీ లభించడం అసాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

రాహుల్, శివాజీ, వెంకటేష్, విజయ్, అఖిలేష్, జస్టిన్, రవి, ఇర్ఫాన్ ప్రమాద సమయంలో కాలి బుడిదై ఉంటారని అధికారులు అనుమానం వ్యక్తం చేశారు. ఇప్పటికే వందశాంపిల్స్ సేకరించిన డీఎన్‌ఏ మ్యాచ్ కాలేదని అధికారులు తెలిపారు. ఎనిమిది మంది కార్మికుల కుటుంబ సభ్యులను ఇంటికి వెళ్లిపోవాలని అధికారులు సూచించారు. మూడు నెలల తర్వాత తిరిగి రావాలని సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. అప్పటి వరకు రాష్ట్ర, కేంద్ర హోంశాఖలతో సంప్రదింపులు జరుపుతామని అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు.



# సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తిపై స్పందించిన జేపీ నడ్డా

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ రాష్ట్ర రైతుల డిమాండ్‌ను నెరవేర్చే దిశగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు కేంద్రమంత్రి జేపీ నడ్డా.

అవసరాలకు అనుగుణంగా యూరియా సరఫరా ఉండేలా చూసుకోవాలని ఎరువుల శాఖ అధికారులను ఆదేశించారు. ఇవాళ (బుధవారం) ఢిల్లీలో జేపీ నడ్డా మీడియాతో మాట్లాడారు. రసాయన ఎరువులు అధికంగా వాడటంతో భూమిలోని సారం తగ్గిపోతోందని ముఖ్యమంత్రికి కేంద్రమంత్రి జేపీ నడ్డా సూచించారు. 202324 రబీతో పోలిస్తే 2024 25లో 21శాతం అదనంగా యూరియా అమ్మకాలు జరిగాయని కేంద్రమంత్రి వెల్లడిరచారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం ఇప్పటివరకు 12.4శాతం అదనపు వినియోగం జరిగిందని చెప్పుకొచ్చారు. వ్యవసాయేతర అవసరాలకు యూరియాను దారి మళ్లించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రసాయన ఎరువుల అధిక వినియోగాన్ని తగ్గించేందుకు ప్రత్యామ్నాయ ఎరువులు, సేంద్రీయ సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి %వీ ాRAచీAవీ% పథకం గురించి తెలంగాణ అధికారులకు కేంద్ర ఎరువుల శాఖ కార్యదర్శి రంజిత్ కుమార్ మిశ్రా వివరించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల మధ్య ఎరువుల సమన్వయాన్ని చేస్తూ రైతులకు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని అధికారులకు కేంద్రమంత్రి జేపీ నడ్డా ఆదేశించారు.






# విద్యార్థులకు కడుపునిండా అన్నం పెట్టలేని సీఎం రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం కూడా అందించలేని దుస్థితికి ఈ ప్రభుత్వం చేరుకున్నది అని విమర్శించారు. మూడు నెలలుగా భోజన బిల్లులు చెల్లించకపోవడం వల్ల, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందక పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిరదన్నారు. గొడ్డుకారం, నీళ్ల సాంబారే భావి భారత పౌరులకు భోజనం అయింది. మెనూ ప్రకారం పోషకాలతో కూడిన భోజనం అందించవలసి ఉన్నప్పటికీ ప్రభుత్వ అలసత్వం వల్ల ఎక్కడా అమలు కావడం లేదు. తనిఖీలు చేయవలసిన అధికారులు చోద్యం చూస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇదే దుస్థితి ఉన్నప్పటికీ పట్టించుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోంది అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తానని కోతలు కోసే రేవంత్ రెడ్డీ.. కనీసం విద్యార్థులకు ఒకపూట అన్నం పెట్టే పరిస్థితిలో కూడా లేవా? అని ప్రశ్నించారు. ఇంటిగ్రేటెడ్ స్కూలు, స్కిల్ యూనివర్సిటీ అని మాటలు కోటలు దాటుతాయి కానీ చేతలు మాత్రం గడప కూడా దాటని పరిస్థితి. నీ నిర్లక్ష్యంతో ఒకవైపు గురుకులాల ఖ్యాతిని దిగజార్చావు.. మరోవైపు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకాన్ని పోగొడుతున్నావు. విద్యాశాఖ నిర్వహించడానికి కాంగ్రెస్ పార్టీలో సమర్థవంతమైన మంత్రి లేడా. ఇంకెన్నాళ్లు మంత్రి లేని అనాథగా విద్యాశాఖ ఉండాలి? ప్రభుత్వ పాఠశాలల్లో స్కూల్ డ్రాప్ అవుట్స్ తగ్గించేందుకు ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకానికి తూట్లు పొడిచి మళ్ళీ విద్యార్థులను చదువుకు దూరం చేసే ప్రయత్నం చేస్తున్నావా రేవంత్ రెడ్డి. ఢిల్లీ ట్రిప్పులు, రాజకీయ కక్ష సాధింపు చర్యలు, పొలిటికల్ డైవర్షన్లు బందు పెట్టి విద్యార్థుల భవిష్యత్తు గురించి ఆలోచించండి. విద్యాశాఖపై సమీక్ష చేయండి. మధ్యాహ్న భోజన బిల్లులను వెంటనే విడుదల చేయండి అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.



# హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)



ఈ ఘటనతో ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం హైదరాబాద్‌ను వీడిపోతామని హెచ్చరించింది. అధ్యక్షుడు జగన్మోహన్‌రావుపై ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం తీవ్ర ఆరోపణలే చేసింది. ఘటనపై గతంలో ప్రభుత్వం విచారణకు ఆదేశించిన విషయం తెలిసిందే. ఎస్ఆర్‌హెచ్ ఫ్రాంచైజీపై హెచ్‌సీఏ అధ్యక్షుడు ఒత్తిడి తీసుకువచ్చినట్లుగా విజిలెన్స్ విచారణలో తేలింది. టికెట్ల కోసం ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని ఇబ్బందులకు గురిచేశారని నిర్ధారణ అయ్యింది. వాస్తవానికి ఉచిత పాస్‌ల కోసం హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు తీవ్రంగా వేధిస్తున్నాడని సన్‌రైజర్స్ మేనేజ్‌మెంట్ ఆరోపించింది. ఇలాగే చేస్తే తాము హైదరాబాద్ నుంచి వెళ్లిపోతామని హెచ్చరించింది. ఉచిత పాస్‌ల కోసం హెచ్‌సీఏ అధికారులు, అధ్యక్షుడి నుంచి వేధింపులు తీవ్రమయ్యాయని.. ఇలాంటి ప్రవర్తనను సహించమని స్పష్టం చేసింది. ఇలాగే కొనసాగితే తాము వేదికను మార్చుకునేందుకు వెనుకాడబోమని.. ఉప్పల్ స్టేడియాన్ని హోం గ్రౌండ్‌గా ఎంచుకుని మ్యాచ్‌లు ఆడటం వారికి ఇష్టం లేనట్లుగా ఉందంటూ హెచ్‌సీఏ కోశాధికారికి లేఖ సైతం రాసింది. లిఖితపూర్వకంగా చెబితే హైదరాబాద్ నుంచి వెళ్లిపోతామని.. ఈ విషయంపై బీసీసీఐకి, తెలంగాణ ప్రభుత్వం, జట్టు యాజమాన్యానికి తెలుపనున్నట్లు చెప్పింది. గత 12 సంవత్సరాలుగా హెచ్‌సీఏతో కలిసి పని చేస్తున్నామని.. గత సీజన్ నుంచి మాత్రమే ఈ సమస్యలు, వేధింపులు ఎదుర్కొంటున్నట్లుగా పేర్కొంది. ప్రతి సీజన్‌లో 50 కాంప్లిమెంటరీ టికెట్లు (%ఖీ12A% బాక్స్) ఇస్తున్నామని.. ఈ ఏడాది వారు అదనంగా మరో 20 టికెట్లు అడుగుతున్నారని ఆరోపించింది. ఎస్ఆర్‌హెచ్, హెచ్‌సీఏ వివాదం తీవ్రస్థాయికి చేరడంతో ప్రభుత్వం విచారణకు ఆదేశించిన విషయం తెలిసిందే.

# దేశ వ్యాప్త సమ్మె విజయవంతం!

- మద్దతు తెలిపిన సింగరేణి కార్మిక వర్గం.
- కృతజ్ఞతలు తెలిపిన జేఏసీ నాయకులు.

**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**




సింగరేణి సత్తుపల్లి స్థానిక పట్టణంలో జే.వి.ఆర్.ఓసి, కిష్టారం ఓసి, జే.వి.ఆర్ సి.హెచ్.పి లో సింగరేణి ఉద్యోగులు అందరూ ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ మరియు సింగరేణిలో ఉన్న జాతీయ సంఘాల పిలుపుమేరకు దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా, కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు నిరసనగా స్వచ్ఛందంగా సింగరేణిలో ఉద్యోగులు సమ్మెలో పాల్గొని దేశవ్యాప్త సమ్మెకు మద్దతు పలికిన సింగరేణి కార్మిక వర్గం. తెలంగాణ రాష్ట్రానికే కొంగు బంగారంగా ఉండే సింగరేణి సంస్థ లో విధులు నిర్వహించే ఉద్యోగులు ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా సుమారు 60 నుండి 75 వేల మంది ఉద్యోగులు ఈ రోజున జరిగే దేశవ్యాప్త సమ్మెకు పూర్తి మద్దతు తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా మార్చడం, తెలంగాణలో ఉన్న బొగ్గు బ్లాక్ లను సింగరేణి సంస్థ కాకుండా కార్పొరేట్ శక్తులకు వేలం ద్వారా అప్పగించే ప్రక్రియకు వ్యతిరేకంగా స్వచ్ఛందంగా కార్మిక వర్గం అంతా ఐక్యతతో జాతీయ సంఘాల పిలుపు మేరకు దేశవ్యాప్త సమ్మెకు మద్దతు పలికారు. భవిష్యత్తులో 135 సంవత్సరాల చరిత్ర కలిగి సుమారు 70 మిలియన్ల బొగ్గు ఉత్పత్తి సాధిస్తూ లాభాల బాటలో ఉన్న తల్లి లాంటి సింగరేణి సంస్థ మనుగడను కాపాడుకోవడానికి కార్మిక సంఘం నాయకులు, కార్మిక వర్గం దేనికైనా సిద్ధమని ఈ రోజున సమ్మెను విజయవంతం చేసి కేంద్ర ప్రభుత్వానికి కార్మికుల ఐక్యతను చాటిచెప్పిన కార్మిక లోకానికి ధన్యవాదాలు తెలిపిన సింగరేణి కార్మిక సంఘం నాయకులు.

ఈ కార్యక్రమంలో సింగరేణిలో ఉన్న జాతీయ సంఘాలు ఐఎన్ టియుసి,ఏఐటియుసి,సిఐటియు, హెచ్ఎంఎస్, టీబిజికెఎస్, ఐఎఫ్ టియు సంఘాల ముఖ్య నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# గురు పౌర్ణమి శుభాకాంక్షలు

- మాజీ ఎంపీ నామ

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**



బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు గురు పౌర్ణమి సందర్భంగా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. తల్లిదండ్రుల తర్వాత గురువు స్థానమే అత్యున్నతమని, మనకు బుద్ధి, జ్ఞానం ఇచ్చే వారు గురువు లేనని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతిలో గురువు పాత్ర ఎంతో గొప్పదన్నారు. బాల్యంలో మన లక్ష్యాన్ని ఏర్పరచడంలో, జీవన మార్గాన్ని చూపడంలో గురువు పాత్ర అమోఘమైనదని గుర్తుచేశారు. మంచి పౌరులుగా ఎదిగేందుకు, నైతిక విలువలు అలవాటుకు గురువులు మార్గదర్శకులవుతారని తెలిపారు. విద్యార్థులు తమ గురువుల పట్ల గౌరవంతో ఉండాలని, వారి మార్గదర్శకత్వాన్ని పాటించాలన్నారు. గురుపౌర్ణమి రోజున ప్రతి ఒక్కరూ తమకు జ్ఞానం ఇచ్చిన ఉపాధ్యాయులను స్మరించుకోవాలని, వారికి కృతజ్ఞతలు తెలపాలని అన్నారు. ప్రస్తుత కాలంలో మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో పాటు నైతిక బోధన అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. వారిని గౌరవించడమే మన సంస్కృతికి నిదర్శనమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధ్యాయ సంక్షేమం పట్ల మరింత శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ గురు పౌర్ణమి రోజున మనకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను స్మరించుకోవాలని, వారి ఆశీర్వాదాలతోనే విజయ మార్గంలో ముందుకు సాగాలని నామ ఆకాంక్షించారు.



# సినిమాటోగ్రఫీ రంగంలో స్వల్ప కాలిక నైపుణ్య కోర్సులు....

- న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ కె. వెంకట రాజు

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

సినిమాటోగ్రఫీ రంగంలో స్వల్ప కాలిక నైపుణ్య కోర్సులు అందిస్తున్నామని ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని న్యాక్ ( నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ) అసిస్టెంట్ డైరెక్టర్ కె. వెంకట రాజు బుధవారం ఒక ప్రకటనలో కోరారు.

రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రివర్యుల ఆదేశాల మేరకు న్యాక్ (నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ) ఆధ్వర్యంలో శశి ప్రీతం అకాడమీ ఆఫ్ సినిమా అండ్ ఎంటర్టైన్మెంట్ (స్పేస్) సౌజన్యంతో 12 వారాల పాటు సినిమాటోగ్రఫీ, వీడియో ఎడిటింగ్, సౌండ్ రికార్డింగ్, డబ్బింగ్ అండ్ వాయిస్ ఓవర్ స్కిల్, యాంకరింగ్ అండ్ ఈయంసిఈఈ., డిజిటల్ డిజైన్ అండ్ సోషల్ మీడియా మేనేజ్మెంట్, మ్యూజిక్ ప్రొడక్షన్, ప్రొఫెషనల్ సింగింగ్, ప్రొడక్షన్ మేనేజ్మెంట్, అకౌస్టిక్ డిజైన్ వంటి కోర్సులలో నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని తెలిపారు.

ప్రతి కోర్సుకు 35 వేల రూపాయల ఫీజు ఉంటుందని, కాంబో ఆఫర్ పై డిస్కౌంట్ లభిస్తుందని, హైదరాబాద్ కొండాపూర్ లోని న్యాక్ అకాడమీలో శిక్షణ ఉంటుందని అన్నారు. ఖమ్మం ఐటిఐలో ఈ కోర్సుల పట్ల అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించామని అన్నారు. ఆసక్తి గల వారు ఈ కోర్సు నేర్చుకోవచ్చని తెలిపారు. ఈ కోర్సులు పూర్తి చేసిన వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్టిఫికెట్ జారీ చేస్తుందని, 35 వేల ఫీజు 3 విడతలలో చెల్లించవచ్చని, వీరికి అవసరమైతే న్యాక్ హాస్టల్ లో సబ్సిడీ తో వసతి కల్పించడం జరుగుతుందని, 14 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. మరిన్ని వివరాల కు +919059310315 నెంబర్ కు సంప్రదించగలరు.

# నిజాయితీగా విధులు నిర్వహించాలి

- నూతనంగా బాధ్యతలు చేపట్టిన శిక్షణ ఎస్సైలను అభినందించిన ఎస్పీ

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**




శాంతి భద్రతలకు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి విధులు నిర్వహిస్తూ నూతన చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, పోలీస్టేషన్ కు వచ్చే ప్రతి దరఖాస్తుపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకొని ప్రజల రక్షణకు పెద్ద పీట వేయాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు బుధవారం వనపర్తి జిల్లా వరిధిలోని శిక్షణ ఎస్సైలుగా శిక్షణ పొంది మొదటి సారి పోలీస్టేషన్ ఎస్సైలుగా బాధ్యతలు తీసుకున్న ఆరుగురు ఎస్సైలు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పువ్వుల మొక్క అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం మొదటిసారి పోలీ స్టేషన్ కు వెళ్లి ఎస్సైలుగా పదవి బాధ్యతలు చేపట్టినందున ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని, ప్రోయాక్టివ్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని, శాంతి భద్రతల పరిరక్షణకు పెద్దపీట వేయాలని సూచించారు. మొదటి పోస్టింగ్ జీవితంలో ఎవ్వరు కూడా ఎప్పుడూ దీనిని మరువలేరు, ఎక్కడికి వెళ్లినా మొదటి పోస్టింగ్ లో నిర్వహించిన విధులు జీవితాంతం గుర్తుంటాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ అంకిత భావం నిజాయితీగా విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.

ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలని తెలిపారు. ఏదైనా సంఘటన జరిగితే వెంటనే సంఘటన స్థలానికి వెళ్లాలని సూచించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే స్పందించి సంఘటన స్థలానికి వెళ్లాలని తెలిపారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజిబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని తెలిపారు.

శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. నూతన చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి దరఖాస్తుపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల రక్షణకు పెద్దపీట వేయాలని తెలిపారు. నేను సైతం కార్యక్రమం ద్వారా గ్రామాలలో పనిచేయని సీసీ కెమెరాలు గ్రామస్తులు మరియు వ్యాపారస్తులతో కలసి వెంటనే రిపేర్ చేయించాలని సూచించారు. మరియు గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన శిక్షణ ఎస్సైలు.కె, హిమబిందు ఆత్మకూరు పోలీస్టేషన్ ,దివ్యారెడ్డి పెబ్బేర్ పోలీస్టేషన్, జె. నరేష్ ఖిలా ఘనపూర్ పోలీస్టేషన్,ఎన్, వేణుగోపాల్ వనపర్తి రూరల్ పోలీస్టేషన్ ,డి. శశిధర్ వనపర్తి టౌన్ పోలీస్టేషన్, కె, భాస్కర్ కొత్తకోట పోలీస్టేషన్ .ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, డీసీఆర్బి డిఎస్పి, ఉమామహేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# రేగా కు మాతృవియోగం మాజీ ఎంపీ నామ సంతాపం

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ మాజీ విప్ రేగా కాంతారావు మాతృమూర్తి నర్సమ్మ బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆమె మృతి పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. రేగా మాతృమూర్తి మృతి విషయం తెలిసి దిగ్భ్రాంతి చెందానన్నారు. రేగా కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. నర్సమ్మ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ రేగా కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# దివ్యాంగులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది

**-- మకాం శ్రీనివాసులు**
**వి హెచ్ పి ఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**



వికలాంగులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్, వి హెచ్ పిఎస్ నాయకులు డిమాండ్ చేశారు.వనపర్తి జిల్లా కేంద్రంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వి హెచ్ పి ఎస్ వనపర్తి పట్టణ అధ్యక్షులు కుశ కుమార్ అధ్యక్షతనలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కొమ్ము చెన్నకేశవులు మాదిగ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు,గంధం గట్టయ్య మాదిగ,వి హెచ్ పి ఎస్ జిల్లా కోఆర్డినేటర్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వ హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6 వేలు, వృద్ధులు, వితంతువుల పెన్షన్ 4 వేలు వెంటనే బకాయిలతో సహా చెల్లించి ప్రభుత్వం తమ హామీ ని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.అధికారం లోకి వచ్చి 18 నెలలు గడిచినా అర్హులైన ఆసరా పెన్షన్ దారులకు ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పెన్షన్ ఇవ్వకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసం చేస్తున్నదని గుర్తు చేస్తున్నాం.ఇప్పటికైనా ప్రభుత్వం పెంచిన పెన్షన్ బకాయిలతో సహా వెంటనే చెల్లించాలని లేకుంటే సామాజిక ఉద్యమ నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఆగష్టు 13 న వికలాంగులు, ఆసరా పెన్షన్ దారులతో తడాఖా చూపిస్తామని గుర్తు చేస్తున్నాం. పెంచిన పెన్షన్ వెంటనే బకాయిలతోసహ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం వనపర్తి కలెక్టర్ కార్యాలయం లో ఎమ్మార్పీఎస్, విహెచ్ పి ఎస్ ఆద్వర్యంలో జిల్లా పరిపాలన అధికారి భాను ప్రసాద్ కు మరియు జిల్లా సంక్షేమ శాఖ అధికారులకు వినతి పత్రం అందజేయడం జరిగింది.అనంతరం ఆవరణంలో ఈ నెల 20న వనపర్తి జిల్లా సన్నాహక సమావేశం విషయంపై చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గంధం కృష్ణయ్య మాదిగ, వి హెచ్ పి ఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, గంధం లక్ష్మయ్య, భీమ ప్రభాకర్ శెట్టి, గోపీనాథ్, మీసాల నాగరాజు మాదిగ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి, బాజశేఖర్ వి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి, పి శ్రీనివాసులు వి హెచ్ పి ఎస్ ఉపాధ్యక్షులు చందయ్య, నాగాశేషు, వర్మ ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా నాయకులు, దివ్యాంగుల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి నూతన సిఐ ని కలిసి స్వాగతాభినందనలు

# తెలియజేసిన ప్రెస్ క్లబ్ సభ్యులు


**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**

ఖమ్మం జిల్లా, సత్తుపల్లి మండలం నూతన సిఐ టి శ్రీహరిని ప్రెస్ క్లబ్ ఆఫ్ సత్తుపల్లి యూనియన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛమిచ్చి, శాలువాతో సత్కరించి స్వాగతభినందనలు తెలియజేశారు. యూనియన్ అధ్యక్షులు గద్దల సుబ్బారావు ఆధ్వర్యంలో బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో మన ప్రెస్ క్లబ్ ఆఫ్ సత్తుపల్లి యూనియన్ ముఖ్య కార్యదర్శి ఇదుపులపాటి నరేష్ కుమార్, ఉపాధ్యక్షులు జిల్లేపల్లి విష్ణుమూర్తి, కార్యదర్శులు అజ్మీరా సునీత, రోషిని ఖాన్, కంటే శేఖర్, యాదాల శ్రీనివాసరావు, అంబోజు నరసింహారావు, ఆరెంపుల హరి తదితరులు పాల్గొన్నారు.



# కొత్త పర్యాటక ప్రాంతాల వైపు భారతీయుల ఆసక్తి






- ఈ ఏడాది 9.4 శాతం వృద్ధితో 4.5 లక్షల మంది ప్రయాణం
- సులభతరమైన ఆన్‌లైన్ వీసా ప్రక్రియ ప్రధాన ఆకర్షణ
- గణనీయంగా పెరిగిన విమాన సర్వీసులు, స్థిరంగా మారకం రేటు

పర్యాటకం కోసం ఆస్ట్రేలియా వెళ్లే భారతీయుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. సులభతరం చేసిన వీసా నిబంధనలు, పెరిగిన విమాన సర్వీసులు ఇందుకు ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి. అందమైన ప్రకృతి, ప్రత్యేకమైన వన్యప్రాణులు, సిడ్నీ ఒపెరా హౌస్ వంటి అద్భుత కట్టడాలు ఉన్న ఆస్ట్రేలియా అంటే భారతీయులకు ఎప్పటినుంచో ఆసక్తి ఉన్నప్పటికీ, ఈ ఏడాది పర్యాటకుల సంఖ్య రికార్డు స్థాయిలో పెరిగింది.

టూరిజం ఆస్ట్రేలియా వెల్లడిరచిన అధికారిక గణాంకాల ప్రకారం, ఈ ఏడాది మార్చితో ముగిసిన సంవత్సరంలో సుమారు 4,50,000 మంది భారతీయులు ఆస్ట్రేలియాను సందర్శించారు. ఇది గతేడాదితో పోలిస్తే 9.4 శాతం అధికమని టూరిజం ఆస్ట్రేలియా కంట్రీ మేనేజర్ (ఇండియా అండ్ గల్ఫ్) నిశాంత్ కాశికర్ తెలిపారు. పర్యాటకుల పెరుగుదలకు ప్రధాన కారణం సులభతరం చేసిన వీసా ప్రక్రియ అని ఆయన వివరించారు. అమెరికా, యూకే వంటి దేశాలతో పోలిస్తే ఆస్ట్రేలియా వీసా విధానం పూర్తిగా ఆన్‌లైన్‌లో ఉండటం, పాస్‌పోర్ట్‌ను భౌతికంగా సమర్పించాల్సిన అవసరం లేకపోవడం, బయోమెట్రిక్స్ లేదా ఇంటర్వ్యూలు వంటివి లేకపోవడంతో భారతీయులకు చాలా సౌకర్యంగా మారిందని పేర్కొన్నారు. వీసాతో పాటు భారత్‌ఆస్ట్రేలియా మధ్య విమాన కనెక్టివిటీ కూడా భారీగా పెరిగింది. కరోనాకు ముందు వారానికి కేవలం 8 విమానాలు మాత్రమే ఉండగా, ఇప్పుడు వాటి సంఖ్య 27కు చేరింది. అంతేకాకుండా అమెరికా డాలర్‌తో పోలిస్తే ఆస్ట్రేలియన్ డాలర్ మారకం రేటు స్థిరంగా (సుమారు రూ. 5556) ఉండటం కూడా సానుకూల అంశమని కాశికర్ అన్నారు. సిడ్నీ, మెల్‌బోర్న్ వంటి నగరాలతో పాటు ఇప్పుడు టాస్మానియా, కంగారూ ఐలాండ్ వంటి కొత్త ప్రదేశాలను చూసేందుకు కూడా భారత పర్యాటకులు ఆసక్తి చూపుతున్నారని ఆయన తెలిపారు.

# గుజరాత్ వడోదరలో కుప్పకూలిన గంభీర వంతెన






- ఘటనలో తొమ్మిది మంది మృతి
- వంతెనతో పాటు నదిలో పడిపోయిన ఐదు వాహనాలు
- పలువురిని సురక్షితంగా కాపాడిన సహాయక బృందాలు
- గతేడాది వంతెనకు మరమ్మతులు, కొత్త వంతెనకూ ఆమోదం
- ఘటనపై ముఖ్యమంత్రి విచారణకు ఆదేశం

గుజరాత్‌లో ఘోర విషాదం చోటుచేసుకుంది. వడోదర, ఆనంద్ జిల్లాలను కలిపే గంభీర నదిపై ఉన్న పురాతన వంతెన బుధవారం ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ దుర్ఘటన సమయంలో వంతెనపై నుంచి వెళుతున్న ఐదు వాహనాలు నదిలో పడిపోయాయి. ఈ ప్రమాదంలో కనీసం తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోగా, పలువురిని సహాయక బృందాలు సురక్షితంగా ఒడ్డుకు చేర్చాయి. ప్రమాద విషయం తెలియగానే అధికారులు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. నదిలో గల్లంతైన వారి కోసం గాలింపు కొనసాగిస్తున్నారు. అయితే, ఈ వంతెనకు గతేడాది మాత్రమే మరమ్మతులు చేపట్టడం గమనార్హం. అంతేకాకుండా, దీనిపై ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి మూడు నెలల క్రితమే రూ. 212 కోట్ల వ్యయంతో కొత్త వంతెన నిర్మాణానికి ఆమోదం తెలిపారు. కొత్త వంతెన కోసం డిజైన్, టెండర్ల ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైన తరుణంలో ఈ దుర్ఘటన జరగడం విషాదాన్ని నింపింది. ఈ ఘటనపై గుజరాత్ ముఖ్యమంత్రి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద స్థలానికి చీఫ్ ఇంజనీర్, బ్రిడ్జ్ డిజైన్ బృందంతో పాటు నిపుణులను పంపించారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. పాత వంతెన మరమ్మతులపై, దాని నాణ్యతపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# వంతెన కూలిన ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి





గుజరాత్ రాష్ట్రంలో బ్రిడ్జి కూలిన ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ప్రధాన మంత్రి జాతీయ సహాయ నిధి కింద బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. మృతి చెందిన ఒక్కో బాధిత కుటుంబానికి రూ.2లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేలు ఆర్థిక సాయం ఇవ్వనున్నట్లు వెల్లడిరచారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు. వడోదర జిల్లాలోని మహిసాగర్ నదిపై ఉన్న గంభీర్ వంతెన బుధవారం ఉదయం ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. దీంతో పలు వాహనాలు నదిలో పడిపోయాయి. ఈ ఘటనలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారు. గుజరాత్‌లోని వడోదరఆనంద్ పట్టణాలను కలుపుతున్న ఈ వంతెనను 45 ఏళ్ల క్రితం నిర్మించారు. అయితే, చాలా కాలంగా ఈ వంతెన శిథిలావస్థకు చేరినట్లు స్థానికులు తెలిపారు. తాజా ఘటనతో ఆ మార్గంలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకుంటున్నారు. మరోవైపు ప్రమాద స్థలి వద్ద సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. నదిలో పడిన వాహనాలను తొలగించడానికి వడోదర అగ్నిమాపక శాఖ బృందాలు, జాతీయ విపత్తు ప్రతిస్పందన దళాలు చర్యలు తీసుకుంటున్నాయి. మరోవైపు ఈ ఘటనపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

# గగన్‌యాన్ ప్రొపల్షన్ సిస్టమ్‌ను పరీక్షించిన ఇస్రో

**బెంగుళూరు:**




అంతరిక్షంలోకి వ్యోమగాముల్ని పంపేందుకు గగన్‌యాన్ ప్రాజెక్టును ఇస్రో (%Iూ Rూ%) చేపడుతున్న విషయం తెలిసిందే. దానిలో భాగంగానే జూలై 3వ తేదీన మహేంద్రగిరిలో ఉన్న ప్రొపల్షన్ కాంప్లెక్స్‌లో స్పేస్ ఏజెన్సీకి చెందిన సర్వీస్ మాడ్యూల్ ప్రొపల్సన్ సిస్టమ్‌లో రెండు పరీక్షలు నిర్వహించారు. ఒకటి స్వల్ప కాల వ్యవధి 30 సెకన్లు పాటు కాగా మరొకటి 100 సెకన్ల పాటు ప్రొపల్సన్ పరీక్షలు చేపట్టారు. హాట్ టెస్ట్‌లు నిర్వహిస్తున్న సమయంలో ప్రొపల్సన్ సిస్టమ్ సాధారణ స్థాయిలో పర్ఫార్మ్ చేశాయి. 100 సెకన్ల పరీక్ష సమయంలో.. రియాక్షన్ కంట్రోల్ సిస్టమ్ త్రస్టర్స్‌తో పాటు వేర్వేరు దశల్లో లిక్విడ్ అపోజి మోటార్ ఇంజిన్లు సక్రమంగా పనిచేశాయి. గగన్‌యాన్ ప్రాజెక్టు కోసం ఇస్రోకు చెందిన లిక్విడ్ ప్రొపల్సన్ సిస్టమ్ సెంటర్ .. టెక్నాలజీ డెవలప్మెంట్ కార్యక్రమాలు చూసుకుంటున్నది. గగన్‌యాన్ ఆర్బిటాల్ మాడ్యూల్‌లో ఎస్ఎంపీఎస్ విధానం కీలకం కానున్నది. ఆర్బిటాల్ మాన్యువోరింగ్ సమయంలో ఎస్ఎంపీఎస్ తప్పనిసరి అవుతుందని ఇస్రో పేర్కొన్నది. అయిదు లిక్విడ్ అపోజీ మోటారు ఇంజిన్స్, 16 రియాక్షన్ కంట్రోల్ సిస్టమ్‌లు ఉంటాయి.

# వారిని కాల్చిపారేయండి

- బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనా సంచలన ఆడియో లీక్
- నిరసనకారులను కాల్చివేయాలని పోలీసులకు ఆదేశాలు
- గత ఏడాది రిజర్వేషన్ల వ్యతిరేక ఆందోళనల నాటి ఘటన
- బీబీసీ పత్రాల ఆధారంగా వెలుగులోకి వచ్చిన ఉదంతం
- అల్లర్లలో 1400 మంది మృతి చెందారని ఐక్యరాజ్యసమితి అంచనా



ప్రస్తుతం భారత్‌లో తలదాచుకుంటున్న షేక్ హసీనా బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు సంబంధించిన ఒక కీలకమైన ఆడియో లీక్ కావడంతో రాజకీయంగా పెను ప్రకంపనలు సృష్టిస్తోంది. ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా గత సంవత్సరం జరిగిన ఆందోళనల సమయంలో నిరసనకారులపై కాల్పులు జరపాలని ఆమె స్వయంగా ఆదేశించినట్లు ఈ ఆడియోలో ఉంది. ఈ ఉదంతం ఇప్పుడు బంగ్లా రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. బీబీసీకి చెందిన పత్రాలను ఉటంకిస్తూ పలు అంతర్జాతీయ మీడియా సంస్థలు ఈ వార్తను ప్రచురించాయి. దీని ప్రకారం, గత సంవత్సరం జులై 18న ఢాకాలోని తన అధికార నివాసం 'గణభబన్' నుంచి ఒక ఉన్నత పోలీస్ అధికారికి హసీనా ఫోన్‌లో ఈ ఆదేశాలు జారీ చేశారు. నిరసనకారులను అణచివేయడానికి ప్రాణాంతక ఆయుధాలు వాడండి. వాళ్లు ఎక్కడ కనిపిస్తే అక్కడ కాల్చేయండి'' అని ఆమె ఆదేశించారు. ఈ ఆదేశాలు జారీ అయిన కొద్ది గంటలకే పోలీసులు నిరసనకారులపై బలప్రయోగం చేసినట్లు బీబీసీ నివేదిక వెల్లడిరచింది. కాగా, బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా జరిగిన ఆందోళనలు హింసాత్మకంగా మారి తీవ్ర అల్లర్లకు దారితీశాయి. ఈ ఘర్షణల్లో సుమారు 1,400 మంది మరణించినట్లు ఐక్యరాజ్యసమితి అంచనా వేసింది. ఈ నిరసనలు తీవ్రరూపం దాల్చడంతో హసీనా ప్రభుత్వం కుప్పకూలింది. అనంతరం ఆమె దేశం విడిచి భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. ప్రస్తుతం మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం హసీనాను తిరిగి దేశానికి రప్పించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఆమెపై బంగ్లాదేశ్‌లో ఇప్పటికే పలు కేసులు నమోదయ్యాయి. కోర్టు ధిక్కరణ కేసులో అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్ ఆమెకు ఆరు నెలల జైలు శిక్ష విధించడం కూడా గమనార్హం.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# దేశంలో తగ్గిపోతున్న ప్రభుత్వ రంగ బ్యాంకుల సంఖ్య..!

**5 బ్యాంకులు ప్రైవేటీకరణ..**
**వాటాల విక్రయానికి రంగంలోకి కేంద్రం**



కేంద్రంలో నరేంద్ర మోదీ సర్కారు కొలువుదీరిన దగ్గర్నుంచి దేశంలో ప్రభుత్వ రంగ బ్యాంకుల సంఖ్య క్రమేణా తగ్గిపోతున్నది. కుదిరితే వాటాల విక్రయాలు, కాకపోతే విలీనాలు. ఇదీ.. గత 11 ఏండ్లుగా సాగుతున్న తంతు. ఈ క్రమంలోనే ఇప్పుడు మరో 5 సర్కారీ బ్యాంకుల్లో వాటాల విక్రయానికి కేంద్రం సిద్ధమవుతున్నది. ఇందులో భాగంగానే మంగళవారం ఈ లావాదేవీల కోసం సాంకేతిక, న్యాయపరమైన సలహాదారులను నియమించేందుకు అంతర్గత మంత్రుల బృందం కూడా సమావేశమైనట్టు సమాచారం. ఆర్థిక సేవల శాఖ కార్యదర్శి, పెట్టుబడులుప్రభుత్వ ఆస్తుల నిర్వహణ శాఖ (దీపం) కార్యదర్శి తదితరులు ఇందులో పాల్గొన్నట్టు తెలుస్తున్నది. దీంతో ఇక క్షేత్రస్థాయిలో పని మొదలుకానుండగా.. వీలైనంత త్వరలోనే సదరు బ్యాంకుల్లో సర్కారీ వాటాలు తగ్గిపోనున్నాయి. అయితే ఆయా బ్యాంకుల్లో కేంద్రం 20 శాతం వరకు వాటాలను అమ్మకానికి పెట్టే అవకాశాలున్నట్టు తెలుస్తున్నది.

ఈ బ్యాంకుల్లోనే.. : బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (బీవోఎం), ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ (ఐవోబీ), యూకో బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ అండ్ సింధ్ బ్యాంకుల్లో వాటాల అమ్మకానికి కేంద్ర ప్రభుత్వం రెడీ అవుతున్నది. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ప్లేస్‌మెంట్ (క్యూఐపీ), ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) పద్ధతుల ద్వారా వాటాలను ప్రభుత్వం విక్రయానికి పెట్టబోతున్నదని సంబంధిత వర్గాలు చెప్తున్నాయి. లావాదేవీల నిర్వహణకు మర్చంట్ బ్యాంకర్ల నియామకం జరిగితే.. నిధుల సమీకరణ ప్రక్రియ మరింత వేగవంతం అవుతుందని పేర్కొంటున్నాయి. వాటాల విలువ, ఎంత వాటా అమ్మేయాలి? కావాల్సిన పత్రాలు, వాటి ద్వారా అనుమతులు తీసుకోవడం ఇవన్నీ చకచకా జరిగిపోనున్నాయి. అన్నీ కుదిరితే ఈ ఆర్థిక సంవత్సరం (202526), లేకుంటే ఎలాగైనా వచ్చే ఆర్థిక సంవత్సరం (202627) వాటాల అమ్మకాలు కచ్చితంగా ఉంటాయని ప్రభుత్వ ఉన్నత వర్గాల ద్వారా తెలియవస్తున్నది. కాగా, రూ.2,000 కోట్లకు దిగువన ఉండే లావాదేవీలకు కొందరు మర్చంట్ బ్యాంకర్లు, ఆపై విలువైన లావాదేవీలకు మరికొందరిని నియమించవచ్చని అంచనా.

ఆ రెండే.. : ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలను ప్రైవేటీకరించాలని మోదీ సర్కారు ఎప్పట్నుంచో ప్రయత్నిస్తున్నది. 202122 కేంద్ర బడ్జెట్‌లోనే ఇందుకు ప్రణాళికల్ని కూడా పెట్టింది. కానీ ఇప్పటిదాకా అది కుదరలేదు. దీంతో త్వరలో రాబోయే వాటాల ఉపసంహరణలో ముందుగా ఈ రెండిరటినే ప్రైవేటీకరణ దిశగా ముందుకు జరుపాలని కేంద్ర ప్రభుత్వం చూస్తున్నట్టు చెప్తున్నారు. ఇప్పటికే ఐడీబీఐ బ్యాంక్‌ను ప్రైవేట్‌పరం చేయాలని చూస్తుండగా, ప్రభుత్వ రంగ బీమా సంస్థ ఎల్ఐసీ ద్వారా కేంద్రం పావులు కదుపుతున్న సంగతి విదితమే. బ్యాంక్‌లో ఎల్ఐసీతో ప్రభుత్వ వాటాను కొనిపించినది తెలిసిందే. ఈ క్రమంలో ఆ వాటాలను అమ్మేందుకు తీవ్రంగా కసరత్తులు చేస్తున్నదీ చూస్తూనే ఉన్నాం. ఇక అంతకుముందు ఆయా ప్రభుత్వ బ్యాంకులను ఎస్బీఐ, మరికొన్నింటిలో విలీనం చేసినదీ విదితమే.





# ఊగిసలాటలో ఆసియా స్టాక్ మార్కెట్లు ..!

బుధవారం ఆసియా మార్కెట్లన్నీ ఊగిసలాట ధోరణిలోనే కదులుతున్నాయి. అదే రీతిలో భారత స్టాక్ మార్కెట్లు కూడా ఫ్లాట్‌గా ట్రేడ్ అవుతున్నాయి. లాభనష్టాలతో దోబూచులాడుతున్నాయి. బ్యాంకింగ్ రంగం మాత్రమే లాభాలతో ఉంది. ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప నష్టాల్లో ఊగిసలాడుతున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి పన్నుల పెంపు పేరు చెప్పి దిరిస్తుండడంతో అంతర్జాతీయ మార్కెట్లు అప్రమత్తంగా కదలాడుతున్నాయి. ఈ రోజు ఆసియా మార్కెట్లన్నీ ఊగిసలాట ధోరణిలోనే కదులుతున్నాయి. అదే రీతిలో భారత స్టాక్ మార్కెట్లు కూడా ఫ్లాట్‌గా ట్రేడ్ అవుతున్నాయి. లాభనష్టాలతో దోబూచులాడుతున్నాయి. బ్యాంకింగ్ రంగం మాత్రమే లాభాలతో ఉంది. ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప నష్టాల్లో ఊగిసలాడుతున్నాయి. సోమవారం ముగింపు (83, 442)తో పోల్చుకుంటే మంగళవారం ఉదయం ఫ్లాట్‌గా మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత లాభనష్టాలతో దోబూచులాడుతోంది. ప్రస్తుతం ఉదయం 10:30 గంటల సమయంలో సెన్సెక్స్ 2 పాయింట్ల స్వల్ప పాయింట్ల నష్టంతో 83, 440 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 9 పాయింట్ల స్వల్ప నష్టంతో 25, 451 వద్ద కొనసాగుతోంది. ట్రంప్ పోకడలతో సోమవారం అమెరికా మార్కెట్లు నష్టాలతో ముగిశాయి. ట్రంప్ కొత్తగా 14 దేశాలపై సుంకాలు విధిస్తున్నట్టు ప్రకటించారు. సెన్సెక్స్‌లో కోటక్ మహీంద్రా, ఎన్‌హెచ్‌పీసీ, హెచ్‌డీఎఫ్‌సీ ఏఎమ్‌సీ, ఎన్ఫోఎడ్జ్, ఎటర్నల్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. టైటాన్ కంపెనీ, బీఎస్ఈ లిమిటెడ్, 306 వన్, ఏంజెల్ వన్, సిప్లా షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 284 పాయింట్ల నష్టంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 246 పాయింట్ల లాభంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 85.70గా ఉంది.

# స్మార్ట్‌సిటీకి సహకరించండి..
# కేంద్ర మంత్రికి సీఎం వినతి



ఇండస్ట్రియల్ స్మార్ట్‌సిటీ అభివృద్ధికి సహకరించాలని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌కు ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢల్లీపర్యటనలో భాగంగా సీఎం.. గోయల్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ అభివృద్ధికి జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి, అమలు ట్రస్ట్(ఎన్ఐసీడీఐటీ) ఆమోదించిన రూ.596.61 కోట్ల నిధులను త్వరగా విడుదల చేయాలని కోరారు. స్మార్ట్‌సిటీకి అవసరమైన నీటి సరఫరా, విద్యుత్, ఇతర వసతుల కల్పనకు ఆర్థిక సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. దీంతోపాటు హైదరాబాద్‌వరంగల్ పారిశ్రామిక కారిడార్‌లో భాగంగా వరంగల్ విమానాశ్రయానికి నిధులు మంజూరు చేయాలని అభ్యర్థించారు. తెలంగాణ ప్రభుత్వం ఆదిభట్లలో అత్యున్నతమైన మౌలిక వసతులతో ప్రత్యేకమైన రక్షణ, ఏరోస్పేస్ పారును ఏర్పాటు చేసిందని, ఈ నేపథ్యంలో హైదరాబాద్ బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌ను ఏరోడిఫెన్స్ కారిడార్‌గా మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.




## ప్రభుత్వాలు సహకరిస్తే దేశీయంగా సెమీకండక్టర్ల ఉత్పత్తి

**సదరన్ సిలికాన్ టెక్నాలజీ కంపెనీ**

ప్రభుత్వం సహకరిస్తే దేశీయంగా సెమీకండక్టర్ల ఉత్పత్తి కేంద్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభిస్తామని సదరన్ సిలికాన్ టెక్నాలజీ కంపెనీ డైరెక్టర్లు హర్ష మాలు, తాహెర్ అలీ తెలిపారు. హైదరాబాద్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ... సెమీకండక్టర్లలో వినియోగించే పలుగు రాళ్లు (క్వార్ట్జ్) ఖనిజం మన దేశంలో పుష్కలంగా లభిస్తున్నప్పటికీ దీనిని వినియోగించుకునే అవకాశం లేకుండా పోయిందని, ఈ టెక్నాలజీ ఇక్కడ లేకపోవడంతో ముడి సరుకును చైనాకు ఎగుమతి చేస్తున్నారని తెలిపారు. పాలక ప్రభుత్వాలు సహకరిస్తే తెలుగు రాష్ట్రాల్లోనే చిప్ తయారు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన ప్రకటించారు.



# జూన్‌లో టాప్‌గేర్‌లో ఈవీల విక్రయాలు..

**28 శాతం వృద్ధి : ఫాడా వెల్లడి**

దేశవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రజల నుంచి విశేషస్పందన లభిస్తున్నది. గత నెలలో దేశీయంగా 1.80 లక్షల యూనిట్ల ఎలక్ట్రిక్ వాహనాలు అమ్ముడయ్యాయి. క్రితం ఏడాది ఇదే నెలలో అమ్ముడైన వాహనాలతో పోలిస్తే 28.60 శాతం అధికమని ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్ల అసోసియేషన్ (ఫాడా) తాజాగా వెల్లడిరచింది. ఈప్యాసింజర్ వాహనాలకు డిమాండ్ అధికంగా ఉండటం ఇందుకు కారణమని తెలిపింది. ఎలక్ట్రిక్ ప్యాసింజర్ వాహన అమ్మకాలు 7,323 యూనిట్ల నుంచి 13,178 యూనిట్లకు చేరుకున్నాయి. మొత్తం వాహన విక్రయాల్లో ప్యాసింజర్ వాహనాల వాటా 4.4 శాతానికి ఎగబాకింది. అలాగే 60, 550 యూనిట్ల ఎలక్ట్రిక్ త్రిచక్ర వాహనాలు కాగా, 1,05,355 యూనిట్ల ద్విచక్ర వాహనాలు అమ్ముడయ్యాయి. కమర్షియల్ వాహనాలు ఏడాది ప్రాతిపదికన రెండిరతలు పెరిగి 1,146 యూనిట్లకు చేరుకున్నాయి. పెట్రోల్ ధరలు గరిష్ఠస్థాయిలో ఉండటంతో వాహన కొనుగోలుదారులు ఈవీలపై ఆసక్తి చూపుతున్నారని, అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రత్యేక స్కీంలు కూడా ఆకట్టుకుంటున్నాయని ఫాడా ప్రెసిడెంట్ సీఎస్ విఘ్నేశ్వర్ తెలిపారు. చార్జింగ్ స్టేషన్లు అత్యధికంగా ఏర్పాటుకావడంతో చార్జింగ్ ఇబ్బందులు కూడా లేకుండా పోయాయన్నారు.

# మహీంద్రా అండ్ మహీంద్రా సరికొత్త మాడల్

**ప్రారంభ ధర రూ.8.94 లక్షలు**

మహీంద్రా అండ్ మహీంద్రా సరికొత్త మాడల్‌ను దేశీయ మార్కెట్‌కు పరిచయం చేసింది. ఎక్స్‌యూవీ 3ఎక్స్‌వో పేరుతో విడుదల చేసిన ఈ మాడల్ ప్రారంభ ధర రూ.8.94 లక్షలు కాగా, గరిష్ఠ ధర రూ.12.99 లక్షలు. ఈ ధరలు ముంబై షోరూంనకు సంబంధించినవి. 1.2 లీటర్ల పెట్రోల్ ఇంజిన్‌తో తయారైన ఈ మాడల్‌లో 10.24 ఇంచుల టచ్‌స్క్రీన్, స్టీరింగ్ ఆడియో కంట్రోల్, ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, ఆన్‌లైన్ నావిగేషన్, వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటో, యాపిల్ కార్‌ప్లే, డ్యూయల్‌టోన్ రూఫ్, స్మార్ట్ స్టీరింగ్ సిస్టమ్ వంటి ఫీచర్స్ ఉన్నాయి.




# అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందం..!

**జీటీఆర్ఐ కీలక సూచనలు**



త్వరలోనే అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందాన్ని చేసుకోనున్నది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పలు దేశాలకు సుంకాలను లేఖలు రాస్తున్నారు. అయితే, ఈ ఒప్పందాన్ని ఖరారు చేసే ప్రక్రియలో భారత్ జాగ్రత్తగా ముందుకు సాగాలని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ ఈ వ్యాఖ్యలు చేసింది. ట్రంప్ మోడల్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కాదని.. ఇది అమెరికా సుంకాల ప్రతీకార ఒప్పందంగా పేర్కొంది. అమెరికా వివిధ దేశాలతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలను ఖరారు చేసేందుకు జులై 9తో ముగిసిన గడువును ఆగస్టు ఒకటి వరకు గడువును పొడిగించింది. ఈ పరిస్థితుల్లో ప్రస్తుతం భారత్‌తో సహా ఇతర దేశాలు ఒప్పందం కుదుర్చుకోవడానికి మరో మూడు వారాల సమయం ఉన్నది. ఇప్పటివరకు బ్రిటన్, వియత్నాం మాత్రమే అమెరికాతో వాణిజ్య ఒప్పందాలను ఖరారు చేసుకున్నది. చైనాతో కూడా తాత్కాలిక ఒప్పందం కుదిరింది. ప్రస్తుతం ట్రంప్ ఒత్తిడిని పెంచుతున్నది. ఒప్పందం కుదుర్చుకోలేకపోతే ఆగస్టు ఒకటి అమెరికా దిగుమతులకు అడ్డంకులు తొలగించాలంటూ ట్రంప్ మరోసారి వాణిజ్య యుద్ధానికి దిగారు. అమెరికాలో తయారీని పెంచాలని.. ఈ ఒప్పందానికి అంగీకరించకపోతే భారీ సుంకాలు తప్పవంటూ 14 దేశాలకు లేఖ రాశారు. అమెరికా దిగుమతి చేసుకునే ఉత్పత్తులపై 25 శాతం నుంచి 40 శాతం వరకు సుంకాలు తప్పవని హెచ్చరించారు. వాణిజ్య డిమాండ్స్‌కు అంగీకరించని దేశాలపై ఆగస్టు ఒకటి నుంచి సుంకాలు తప్పవని స్పష్టం చేశారు. ట్రంప్ ఆయా ఎదుర్కొనే సుంకాలను వివరిస్తూ 14 దేశాలకు అధికారిక లేఖలపై సంతకం చేసినట్లు జీటీఆర్ఐ వ్యవస్థాపకుడు అజయ్ శ్రీవాస్తవ పేర్కొన్నారు. జపాన్, దక్షిణ కొరియా, కజకిస్తాన్, మలేషియా, ట్యునీషియాపై 25 శాతం, దక్షిణాఫ్రికా, బోస్నియా, హెర్జెగోవినాపై 30 శాతం, ఇండోనేషియాపై 32 శాతం, బంగ్లాదేశ్, సెర్బియాపై 35 శాతం, కంబోడియా, థాయిలాండ్‌పై 36 శాతం, లావోస్, మయన్మార్‌పై 40 శాతం సుంకాలను ప్రకటించింది. అయితే, వైట్‌హౌస్ 'ఫైనల్ నోటీసు'గా హెచ్చరించిందని శ్రీవాస్తవ తెలిపారు. యూఎస్ నిబంధనలపై ఒప్పందంపై సంతకం చేయండి.. లేకపోతే ప్రతీకార సుంకాలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని హెచ్చరిస్తుందని.. దీంతో యూఎస్‌లో వినియోగదారుల ధరలను పెంచే అవకాశం ఉందని, ప్రపంచ సరఫరా గొలుసులలో విస్తృతమైన సమస్యలను సృష్టించే అవకాశం ఉందని ఆయన తెలిపారు. మునుపటి కాలంతో పోలిస్తే మే 2025లో చైనా నుంచి యూఎస్ దిగుమతులు 35 శాతం తగ్గాయి. అయితే, న్యూఢల్లీ ఒప్పందంపై జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఇప్పటివరకు ఉన్న రాయితీలు, సరకుల రవాణా విషయంలో నెలకొన్న అస్పష్టమైన నిబంధనలు, అన్నింటిపైనా ఒకే రేటుతో కూడిన పన్ను.. తదితర దీర్ఘకాలంలో వాణిజ్య స్థిరత్వానికి ప్రమాదాన్ని గురించి, లోటుపాట్లను పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని జీఆర్‌టీఐ సూచించింది.

# రూ.2.9లక్షల కోట్లకు చేరిన పోర్ట్‌ఫోలియో బ్యాలెన్స్..!




దేశంలోని అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంకుల మొత్తం పోర్ట్‌ఫోలియో బ్యాలెన్స్ మార్చి 2025 నాటికి రూ.2.9 లక్షల కోట్లకు చేరుకుంది. మార్చి 2020తో పోలిస్తే గత ఐదేళ్లలో 1.8 రెట్లు పెరిగింది. ఈ సమాచారం నేషనల్ అర్బన్ కోఆపరేటివ్ ఫైనాన్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అండ్ ట్రాన్స్‌యూనియన్ సిబిల్ నివేదిక పేర్కొంది. బ్యాలెన్స్ పోర్ట్‌ఫోలియో పెరగడానికి ప్రధాన కారణం అనేక ఉత్పత్తి వర్గాల్లో రెండంకెల వృద్ధి అలాగే రుణాలకు డిమాండ్ పెరగడం, విస్తృత మార్కెట్లకు ప్రాప్యత అని పేర్కొంది. దేశంలో డిజిటలైజేషన్ కారణంగా ఈ బ్యాంకుల పనితీరులో సైతం మార్పులు వచ్చాయి. సాంకేతికత ఆధారిత మార్పుల కారణంగా కొత్త కస్టమర్స్ సైతం బ్యాంకుల్లో చేరుతున్నారు. నివేదిక ప్రకారం.. భారత్‌లోని 1,472 అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకులు ఆర్థిక వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ బ్యాంకులు ముఖ్యంగా చిన్న పట్టణాలు, సెమీఅర్బన్ ప్రాంతాల్లో విస్తృత సేవలు అందిస్తున్నాయి. 2030 వరకు బ్యాంకింగ్ రంగం ప్రతి సంవత్సరం 11.5 శాతం చొప్పున వృద్ధి చెందుతుందని అంచనా. ఈ పరిస్థితుల్లో భారతదేశ సమగ్ర అభివృద్ధి లక్ష్యాల్లో పట్టణ సహకార బ్యాంకులు కీలకమైన పాత్ర పోషిస్తున్నాయి. స్థానిక ఆర్థిక వ్యవస్థపై లోతైన పట్టు, బలమైన సంబంధాలతో ఈ బ్యాంకులను రుణగ్రహీతలకు అధికారిక రుణాన్ని అందించగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని నివేదిక చెబుతున్నది. నివేదిక ప్రకారం, అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకులు దాదాపు 9 కోట్ల మంది భారతీయులకు తమ సేవలను అందిస్తున్నాయి. భారతదేశ ఆర్థిక వ్యవస్థ 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారే వేగంలో అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకులు కూడా ఇందులో ముఖ్యమైన భూమికను పోషించనున్నాయి. స్వయం ఉపాధి పొందుతున్న యువత, మహిళా నేతృత్వంలోని స్వయం సహాయక బృందాలు, అసంఘటిత రంగ కార్మికులు, తొలిసారి ఇల్లు కొనుగోలు చేసే ప్రతి భారతీయుడికి సాధికారత కల్పించడంలో సహకార బ్యాంకులు ముఖ్య పాత్రను పోషిస్తున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల విడుదల చేసిన ఆర్థిక స్థిరత్వ నివేదిక ప్రకారం.. పట్టణ సహకార బ్యాంకుల వార్షిక రుణ పంపిణీ వృద్ధి రేటు మార్చి 2025 నాటికి 7.4 శాతానికి చేరుకుంది. షెడ్యూల్డ్ అండ్ నాన్‌షెడ్యూల్డ్ పట్టణ సహకార బ్యాంకులు రుణ కార్యకలాపాలను పెంచడంలో పాత్ర పోషిస్తున్నాయి.

# ఒకేలా 'కుబేర'- 'స్క్విడ్ గేమ్'..!



గత నెలలో థియేటర్లలో విడుదలై పెద్ద విజయం సాధించిన చిత్రం 'కుబేర'. శేఖర్ కమ్ముల తన రెగ్యులర్ శైలికి భిన్నంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించి ప్రేక్షకుల ఆదరాభిమానాలు పొందారు. ధనుష్, నాగార్జున, రష్మిక వంటి ప్రముఖ నటుల నటనకు మంచి ప్రశంసలు లభించడంతో పాటు ఈ చిత్రం టాలీవుడ్ హయ్యెస్ట్ గ్రాసర్స్ లో ఒకటిగా నిలిచింది. అయితే తాజాగా ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా సెన్సేషన్ సృష్టించిన 'స్క్విడ్ గేమ్' వెబ్ సిరీస్ మాదిరిగానే ఉందని కామెంట్స్ వినిపిస్తున్నాయి. రెండు కథలలో ఒకే తరహా సంఘటనలు ఉండడంతో ఆడియన్స్ అవాక్కవుతున్నారు.

'కుబేర' కథ చూస్తే..: 'కుబేర' సినిమా కథలో, బిచ్చగాడు (హీరో) అనుకోకుండా బిజినెస్ మైండ్ గేమ్ లోకి ప్రవేశిస్తాడు. అతను, తన తోటి వాళ్లతో కలిసి గేమ్‌లో పాల్గొంటాడు. అయితే, ఆ గేమ్‌లో గెలవడానికి అతని జీవితం చాలా ప్రమాదాల్లో పడుతుంది. ఆ గేమ్‌లో అతను బతకగానే బాబుతో వచ్చిన యువతిని రక్షించాలనుకుంటాడు, కానీ ఆమె గర్భవతిగా ఉండటంతో, ఈ ప్రయాణంలో ఆమె మృతి చెందుతుంది. ఆమె మరణం తర్వాత, ఆ బాబుతో జీవితాన్ని కొనసాగించాలనుకుంటాడు. చివరకు, అతనే కుబేర అవుతాడు.

'స్క్విడ్ గేమ్' కథ చూస్తే..: ఇందులో పేద పిల్లలతో పాటు మరికొంత మంది మిలియన్ల డాలర్లు గెలిచే గేమ్‌లో పాల్గొంటారు. గేమ్‌లో గెలిచిన వారు మాత్రమే బతుకుతారు, ఓడిన వారు చనిపోతారు. కథలో హీరో మొదట తన మిత్రులను రక్షించాలని, గేమ్ నుండి తప్పించుకోవాలని ప్రయత్నిస్తాడు, కానీ ఆ ప్రయత్నాలు విఫలమవుతాయి. చివరకు, ఒక గర్భవతి యువతి, ఇబ్బందులు తట్టుకుంటూ, తన బిడ్డను మళ్లీ తీసుకుని జీవిస్తుంది. ఈ సీన్ కూడా 'కుబేర' సినిమాతో చాలా దగ్గరగా అనిపిస్తుంది. రెండు కథలలోనూ, ప్రధాన పాత్రధారులు గేమ్‌లో పాల్గొంటారు, ఇది వారి జీవితాన్ని పూర్తిగా మార్చేస్తుంది. రెండు కథలలోనూ, గర్భవతిగా ఉన్న యువతి కథలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఈ యువతికి 'కుబేర' లో మరణం ఎదురవుతుంది, 'స్క్విడ్ గేమ్' లో కూడా అదే విధంగా చివరికి తాను మరణిస్తుంది, కానీ ఆమె బిడ్డలు కథలో కీలక పాత్ర పోషిస్తారు. ఈ రెండు కథల చివర్లో, బిడ్డ కథకు ఎంతో కీలకంగా మారుతుంది. శేఖర్ కమ్ముల ఈ స్టోరీపై గత మూడేండ్ల నుండి వర్క్ చేయగా, స్క్విడ్ గేమ్ కూడా ఇంచుమించు అదే సమయంలో మొదలైంది.

# మళ్లీ టీవీ షోలోకి మాజీ కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ..!



న్యూఢిల్లీ: మాజీ కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ.. మళ్లీ టీవీ షోల్లో నటిస్తోంది. రాజకీయాల్లోకి రాకముందు .. క్యోంకి సాస్ బీ కబీ బహు తి .. టీవీ సీరియల్‌లో స్మృతి నటించేది. అయితే ఫుల్ టైం రాజకీయాల్లోకి వచ్చాక ఆమె ఆ షోకు బ్రేక్ వేసింది. ఇప్పుడు మళ్లీ క్యోంకి సాస్ బీ కబీ బహు తీ షోలో నటిస్తోంది. దానికి సంబంధించిన ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. క్యోంకి సాస్ బీ కబీ బహు తీ సీరియల్ 2000 నుంచి 2008 మధ్య ప్రసారమైంది. ఏడేళ్ల పాటు వరుసగా ఆ సీరియల్ నెంబర్ వన్ స్పాట్‌లో ఉన్నది. తులసీ వీర్వాని పాత్రలో స్మృతి ఇరానీ నటిస్తోంది. ఫస్ట్ లుక్ డ్రెస్సులో.. స్మృతి మెరూన్ రంగు చీరలో ఉన్నది. జరీ పట్టు బోర్డర్ ఉన్న చీరను ఆమె ధరించింది. చాలా పెద్ద సైజులో ఉన్న ఎరుపు రంగ బొట్టు పెట్టుకున్నది. బంగారు ఆభరణంతో పాటు బ్లాక్ బీమ్ మంగళసూత్రాన్ని ఆమె ధరించింది. వీ ద వుమెన్ షోలో బర్కా దత్త, కరణ్ జోహార్‌తో మాట్లాడుతూ తన పాత్ర గురించి ఆమె తెలిపారు. క్యోంకి సాస్ బీ కబీ బహు తీ షోలో నటించాలన్న ఒప్పందం ఉందని, 2014లో మళ్లీ ఆ సిరీయల్ చేయాలన్న ఒప్పందం ఉంది అని, కానీ పార్లమెంట్‌కు ఎన్నిక కావడం వల్ల టీవీ షో ఒప్పందాన్ని బ్రేక్ చేయాల్సి వచ్చిందన్నారు. కేంద్ర మంత్రిగా ప్రమాణం చేయాలని పీఎంవో ఆఫీసు నుంచి కాల్ రాగానే తన నిర్ణయాన్ని మార్చుకున్నట్లు ఆమె వెల్లడిరచారు. టీవీ, సినిమాల్లో నటించడం కన్నా.. దేశానికి సేవ చేయడం గొప్ప విషయం అవుతుందని రిషి కపూర్ చెప్పిన మాటల్ని ఆమె గుర్తు చేశారు.



# 'రామాయణం'లో అరుణ్ గోవిల్ నితేశ్ తివారి

## అప్పుడు రాముడు.. ఇప్పుడు దశరథుడు..!

రమానంద్ సాగర్ తెరకెక్కించిన 'రామాయణం'లో రాముడిగా నటించిన అరుణ్ గోవిల్ నితేశ్ తివారి రామాయణలో దశరథుడి పాత్రలో కనిపించనున్నారు. రామాయణం పేరుతో ఎన్ని సీరియళ్లు, సినిమాలు వచ్చినా మాస్టర్ పీస్ మాత్రం రమానంద్ సాగర్ తెరకెక్కించిన 'రామాయణం' మాత్రమే! అందులో రాముడిగా అరుణ్ గోవిల్, సీతగా దీపికా చిఖాలియా నటించారు. లక్ష్మణుడి పాత్రలో సునీల్ లహ్రీ ప్రేక్షకుల్ని అలరించారు. ఇప్పటికీ ఆ పాత్రల పేరు చెబితే వారే గుర్తొస్తారు. అందులో రాముడిగా నటించిన అరుణ్ గోవిల్ ప్రస్తుతం నితేశ్ తివారి 'రామాయణ'లో దశరథుడి పాత్రలో కనిపించనున్నారు. దీనిపై దీపికా చిఖాలియా స్పందించారు. ''ఇప్పటికీ దేశవ్యాప్తంగా ప్రేక్షకులంతా అరుణ్ గోవిల్‌ను రాముడిగా, నన్ను సీతగా మదిలో గుర్తుండిపోయాం. మాపై ఆ ఆదరణ ఇప్పటికీ అలాగే ఉంది. ఇప్పుడు అరుణ్ గోవిల్‌ను దశరథుడిగా వెండితెరపై చూడడం కాస్త కష్టంగానే ఉంటుంది. ఒకసారి రాముడి పాత్రలో చూసిన వ్యక్తులను మరో పాత్రలో ఊహించుకోలేరు. లక్షలాది మందికి అరుణ్‌తో ఇప్పటికీ రాముడిగానే అనుబంధం ఉంది. 'రామాయణ' సినిమాలో దశరథుడిగా నటించడానికి అంగీకరించడం ఆయన వ్యక్తిగత నిర్ణయమే అయినప్పటికీ ప్రేక్షకులు దీన్ని అంగీకరించడం కొంచెం కష్టం. నా అభిప్రాయం ప్రకారం మీరు ఒక్కసారి రాముడిగా గుర్తింపు తెచ్చుకుంటే ప్రేక్షకుల దృష్టిలో ఎప్పటికీ మీరు రాముడే'' అని దీపికా చిఖాలియా అన్నారు. ఇక ఈ సినిమా కోసం తనను ఎవరూ సంప్రదించలేదని ఒకవేళ సంప్రదించినా తనకు రామాయణంలో సీతగా కాకుండా మరో పాత్రలో కనిపించడం ఏమాత్రం ఆసక్తి లేదని ఆమె తెలిపారు.


అప్పటి దశరథుడు బాల్ ధూరి : రమానంద్ సాగర్ రామాయణంలో దశరథ మహారాజుగా బాల్ దూరి నటించారు. ఇప్పుడు ఆ పాత్రను అరుణ్ గోవిల్ చేయనున్నారు. మరోవైపు 'రామాయణ'కు సంబంధించిన మరో వార్త కూడా వైరల్‌గా మారింది. 'హర హర మహాదేవ' సీరియల్‌తో శివుడిగా ఆకట్టుకున్న మోహిత్ రైనా ఇందులోను శివుడిగా కనిపించనున్నట్లు వార్తలొస్తున్నాయి. సుమారు రూ.1600 కోట్లతో బడ్జెట్‌తో ఈ చిత్రం రెండు భాగాలుగా తెరకెక్కనుంది. ఇందులో రాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయిపల్లవి, రావణుడిగా యశ్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. నమిత్ మల్హోత్రా నిర్మిస్తున్నారు. యశ్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. 2026 దీపావళికి పార్టు 1, 2027 దీపావళికి రెండడో భాగం విడుదల కానున్నాయి.

# ఎస్‌జె సూర్య ఈ సినిమాకి ఏఆర్ రెహమాన్ సంగీతం



దర్శకత్వానికి పది సంవత్సరాలు దూరంగా ఉన్న సూర్య కిల్లర్ సినిమాతో తిరిగి కెప్టన్ చైర్‌లో కూర్చోవడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ చిత్రంలో ఎస్‌జె సూర్య హీరోగానే కాకుండా, కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్ కూడా తానే సమకూరుస్తున్నారు. శ్రీ గొకులం మూవీస్ (గోకులం గోపాలన్ నేతృత్వంలో) ఎస్‌జె సూర్య సొంత నిర్మాణ సంస్థ ఏంజెల్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ప్రవీణ్, బైజు గోపాలన్ నిర్మాతలు. ఈ సినిమాకు అకాడమీ అవార్డ్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్ ఈ సినిమాకి మ్యూజిక్ ఇవ్వబోతున్నాడు. ఆయన ప్రాజెక్ట్ రావడం చూస్తేనే సినిమాలో సంగీతానికి ఎంత ప్రాధాన్యత ఉందో అర్థం అవుతుంది. ఇది ఎస్.జె.సూర్యా ఏఆర్ రెహమాన్ కాంబినేషన్‌లో ఐదో సినిమా. ఇంతకు ముందు నాని, న్యూస్, అన్బే ఆరుయిరే, పులి సినిమాలకు కలిసి పని చేశారు. 'కిల్లర్' సినిమాని భారీ స్థాయిలో ప్లాన్ చేస్తున్నారు. ఇండియా అంతటా ప్రేక్షకులతో కనెక్ట్ అవ్వాలనే లక్ష్యంతో ఐదు భాషల్లో రిలీజ్ చేయబోతున్నారు. మిగతా క్యాస్ట్, టెక్నికల్ టీమ్ వివరాలు మేకర్స్ త్వరలోనే తెలియజేస్తారు.

# ప్రతిభ గల నటి ఐశ్వర్య రాజేష్..!



తెరపై తన ప్రవర్తనతో ప్రేక్షకుల్ని కట్టిపడేసే ప్రతిభ గల నటి ఐశ్వర్య రాజేష్. 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాలో ఆమెతో పాటు మీనాక్షి చౌదరి నటించింది. ఆమె అద్భుతమైన అందగత్తె అయినా.. స్క్రీన్ ప్రెజన్స్ విషయంలో ఐశ్వర్య ఆమెకు ఏ మాత్రం తగ్గలేదన్నది నిజం. కెమెరా ముందు ఆమె యాటిట్యూడ్ అలా ఉంటుంది. రీసెంట్‌గా తానా మహాసభల్లో తను పాత్రల్ని సెలక్ట్ చేసుకునే విధానం గురించి మాట్లాడిరది ఐశ్వర్య రాజేష్. 'నలుగురు పిల్లలకు తల్లిగా నటించేంత పెద్ద వయసు నాది కాదు. కానీ అలాంటి పాత్ర లభిస్తే మాత్రం వెనకడుగు వేయను. నటి అన్న తర్వాత పాత్రలో ఒదిగిపోవడం ముఖ్యం. అది ఎలాంటి పాత్రయినా సరే. దానికి వయసుతో నిమిత్తం లేదు. నేను చాలా సినిమాల్లో తల్లిగా నటించాను. అలాగే 'సంక్రాంతికి వస్తున్నాం'లో కూడా నేను బిడ్డల తల్లినే. ఆ సినిమాకు సీక్వెల్ చేస్తే.. నీకు ఆరుగురు పిల్లలుంటారని డైరెక్టర్ అనిల్ రావిపూడి చెప్పారు. అయినా సరే.. నేనేం వెనుకాడను. అరుగురు పిల్లల తల్లిగా నటిస్తా.' అంటూ చెప్పుకొచ్చారు ఐశ్వర్య రాజేష్.

# నచ్చిన కథల్ని మాత్రమే ఎంచుకుంటా..!

## మోడ్రన్ సత్యభామ



'తమిళంలో 'జో' అనే సినిమా చేశాను. అందులో నా అభినయం చూసే ఈ సినిమాకు సెలక్ట్ చేశారు. ముఖ్యంగా ఈ కథ నాకు బాగా నచ్చింది. అందుకే నేనూ ఓకే చెప్పాను. చాలా భిన్నమైన కథ ఇది. ఇందులో నా పాత్ర పేరు సత్యభామ. మోడ్రెన్‌గా, హైపర్‌గా, యాటిట్యూడ్‌తో ఉండే పాత్ర.' అని తెలిపారు కథానాయిక మాళవిక మనోజ్. సుహాస్‌కు జోడీగా ఆమె నటించిన రొమాంటిక్ కామెడీ ఎంటైర్టైనర్ 'ఓ భామ అయ్యో రామ'. రామ్ గోధల దర్శకుడు. హరీష్ నల్ల నిర్మాత. ఈ నెల 11న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లో మాళవిక మనోజ్ విలేకరులతో ముచ్చటించారు.

'నా రియల్‌లైఫ్‌కి ఏ మాత్రం కంపారిజన్ లేని పాత్ర ఇది. తెలుగు రాకపోయినా.. భావాన్ని అర్థం చేసుకొని నటించాను. టాలీవుడ్‌లో నటించడం చాలా హ్యాపీగా ఉంది. ఇక్కడ పనిచేసే వారిలో వృత్తి పట్ల నిబద్ధత ఎక్కువ. వారందరి సహకారం వల్లే ఎలాంటి ఇబ్బంది లేకుండా నటించగలిగాను.' అని చెప్పారు మాళవిక మనోజ్. హీరో సుహాస్ వెరీ నైస్ పర్సన్ అనీ, సెట్‌లో సినిమాకోసం మాత్రమే మాట్లాడతారని, ఈ సినిమాలో తమ కెమిస్ట్రీ బావుంటుందని, ముఖ్యంగా ప్రేమ సన్నివేశాల్లో ఫీల్ కొత్తగా ఉంటుందని మాళవిక మనోజ్ పేర్కొన్నారు. వైవిధ్యమైన పాత్రలతో నటిగా గుర్తింపు తెచ్చుకోవాలనుందని, నచ్చిన కథల్ని మాత్రమే ఎంచుకుంటానని, కంఫర్ట్ జోన్‌లోనే సినిమాలు చేస్తానని మాళవిక మనోజ్ తెలిపారు.

# రామాయణ కోసం 150కోట్లు..?



భారతీయ పురాణేతిహాసం రామాయణం మరోమారు వెండితెరపై దృశ్యమానం కాబోతున్న విషయం తెలిసిందే. సాయిపల్లవి, రణబీర్‌కపూర్ సీతారాముల పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తున్నారు. రావణ పాత్రధారిగా యష్ కనిపించనున్నారు. రెండు భాగాలుగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. వచ్చే దీపావళికి తొలిభాగం ప్రేక్షకుల ముందుకురానుంది. 'రామాయణ: ది ఇంట్రడక్షన్' పేరుతో ఇటీవల విడుదల చేసిన గ్లింప్స్ అత్యద్భుత సాంకేతిక హంగులతో ఆకట్టుకుంది. ఇదిలావుండగా ఈ సినిమా కోసం రణబీర్‌కపూర్‌కి భారీ స్థాయిలో పారితోషికాన్ని అందుబోతున్నారని తెలిసింది. రెండు భాగాలకు కలిపి ఆయన 150కోట్ల వరకు రెమ్యునరేషన్ స్వీకరించనున్నారని బాలీవుడ్‌లో వార్తలొస్తున్నాయి. ఇక సీత పాత్రధారి సాయిపల్లవి 15కోట్ల వరకు పారితోషికం తీసుకోనుందని సమాచారం. దాదాపు 1600కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ చిత్రానికి సంబంధించిన రెండు భాగాలను తెరకెక్కించనున్నారు. యష్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి ఏ.ఆర్. రెహమాన్ సంగీతాన్నందిస్తున్నారు.

# ఆ రోజు కోసం నిరీక్షణ : రష్మిక మందన్న



కెరీర్‌తో పాటు వ్యక్తిగత జీవితాన్ని బ్యాలెన్స్ చేయడం కాస్త ఇబ్బందిగా ఉందని, ఈ విషయంలో చాలా కష్టపడుతున్నానని చెప్పింది కన్నడ సోయగం రష్మిక మందన్న. ప్రస్తుతం ఈ భామకు చేతినిండా సినిమాలున్నాయి. కెరీర్‌తో పాటు వ్యక్తిగత జీవితాన్ని బ్యాలెన్స్ చేయడం కాస్త ఇబ్బందిగా ఉందని, ఈ విషయంలో చాలా కష్టపడుతున్నానని చెప్పింది కన్నడ సోయగం రష్మిక మందన్న. ప్రస్తుతం ఈ భామకు చేతినిండా సినిమాలున్నాయి. అవన్నీ భారీ చిత్రాలే కావడంతో కుటుంబ జీవితానికి ఏమాత్రం సమయం చిక్కడం లేదట. ముఖ్యంగా తన చెల్లితో కాలక్షేపం చేయడానికి వీలులేకుండా పోయిందని బాధపడిపోతున్నదీ భామ. సెలవు రోజుల్ని మీరు ఎలా గడుపుతారు? అనే ప్రశ్నకు రష్మిక మందన్న బదులిచ్చింది. 'చెల్లి నాకంటే 16 ఏళ్లు చిన్నది. గత ఎనిమిదేళ్లుగా కెరీర్‌లో బిజీగా ఉండటం వల్ల తనతో ఎక్కువ సమయం గడపలేకపోతున్నా. గత సంవత్సరకాలంగా మా ఇంటికే వెళ్లలేదు. స్నేహితులను కూడా కలవలేదు. ఫ్యామిలీ, ఫ్రెండ్స్ ఏదైనా టూర్‌కి ప్లాన్ చేస్తే తప్పకుండా నన్ను తీసుకెళ్లేవారు. ఇప్పుడు నేను బిజీగా ఉండటం వల్ల టూర్ల గురించి సమాచారం కూడా ఇవ్వట్లేదు. వీకెండ్స్‌లో కూడా పనిచేయడం బాధగా అనిపిస్తుంది. సెలవు తీసుకొని ఫ్యామిలీతో గడిపే సమయం కోసం ఎప్పుడూ ఎదురుచూస్తుంటాను' అని చెప్పింది రష్మిక మందన్న. ఈ ఏడాది ఇప్పటికే 'ఛావా' 'కుబేర' చిత్రాలతో భారీ విజయాలను సొంతం చేసుకున్న ఆమె.. ప్రస్తుతం 'థామ' 'ది గర్ల్‌ఫ్రెండ్' 'మైసా' అనే చిత్రాల్లో నటిస్తున్నది.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక



# ఆర్సీబీ జట్టు మరో అరుదైన ఘనత..!

ఆర్సీబీ జట్టు మరో అరుదైన ఘనతను అందుకుంది. ఐపీఎల్ 2025 టైటిల్‌ను గెలుచుకున్న కోహ్లీ టీమ్.. ఇప్పుడు సీఎస్కేను దాటేసి మరో రేర్ ఫీట్ నమోదు చేసింది. అదేంటో ఇప్పుడు చూద్దాం.. ఏళ్లుగా అందని ద్రాక్షగా ఉన్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ ట్రోఫీని ఎట్టకేలకు సొంతం చేసుకుంది రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు. ఐపీఎల్ 2025 సీజన్‌లో విజేతగా నిలిచి తమ చిరకాల కోరికను నిజం చేసుకుంది. ఫైనల్ ఫైట్‌లో పంజాబ్ కింగ్స్‌ను ఓడిరచి చాంపియన్‌గా అవతరించింది. ఇలా చరిత్ర సృష్టించిన ఆర్సీబీ ఇప్పుడు మరో అరుదైన ఘనతను అందుకుంది. క్యాష్ రిచ్ లీగ్‌లో మోస్ట్ వాల్యుబుల్ టీమ్‌గా రికార్డు సృష్టించింది బెంగళూరు. ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉన్న చెన్నై సూపర్ కింగ్స్‌ను కోహ్లీ టీమ్ అధిగమించింది. దీని గురించి మరింతగా తెలుసుకుందాం..

ఊహించని రీతిలో.. : ఐపీఎల్‌లో మోస్ట్ వాల్యుబుల్ టీమ్‌గా ఆర్సీబీ (269 మిలియన్లు) నిలిచింది. ఆ జట్టు విలువ రూ.2,256 కోట్లకు చేరుకుంది. గతేడాదితో పోలిస్తే ఆ టీమ్ బ్రాండ్ వాల్యూ 18.5 శాతం పెరగడం విశేషం. అత్యధిక విలువ కలిగిన జట్ల జాబితాలో రెండో స్థానంలో నిలిచింది ముంబై ఇండియన్స్ (242 మిలియన్లు). గత సంవత్సరంతో పోలిస్తే ఈ జట్టు విలువ 18.6 శాతం పెరిగింది. ఇంతకు ముందు వరకు టాప్‌లో ఉన్న చెన్నై సూపర్ కింగ్స్ (235 మిలియన్లు) మూడో స్థానానికి పడిపోయింది. గతేడాదితో పోలిస్తే ఆ జట్టు బ్రాండ్ వాల్యూ కేవలం 1.7 శాతం మాత్రమే పెరిగింది.

పంజాబ్ అదరహో.. : బ్రాండ్ వాల్యూ జాబితాలో చెన్నై సూపర్ కింగ్స్ తర్వాతి స్థానాల్లో కోల్‌కతా నైట్ రైడర్స్ (227 మిలియన్లు), సన్‌రైజర్స్ హైదరాబాద్ (154 మిలియన్లు), ఢల్లీక్యాపిటల్స్ (152 మిలియన్లు), రాజస్థాన్ రాయల్స్ (146 మిలియన్లు), గుజరాత్ టైటాన్స్ (142 మిలియన్లు), పంజాబ్ కింగ్స్ (141 మిలియన్లు), లక్నో సూపర్ జెయింట్స్ (122 మిలియన్లు) నిలిచాయి. పంజాబ్ జట్టు అందరి కంటే ఎక్కువగా తమ బ్రాండ్ వాల్యూను పెంచుకుంది. గతేడాదితో పోలిస్తే ఆ టీమ్ విలువ ఈసారి 39.6 శాతం పెరగడం విశేషం. ఇక, ఐపీఎల్ టోర్నీ బ్రాండ్ వాల్యూ 13.8 శాతం పెరిగి 3.9 బిలియన్ల (భారత కరెన్సీలో సుమారుగా రూ.32,721 కోట్లు)కు చేరుకుంది.

# భారత్ ఆశాకిరణంగా స్వింగ్ సిరాజ్..!

'మర్రి చెట్టు నీడలో మొక్కలు పెరుగవు' జగమెరిగిన ఈ తెలుగు సామెతకు తిరుగులేదు! అవును బలవంతుడు ఉన్న చోట బలహీనులకు చోటు లేదనేది ఈ నానుడి అర్థం. ఇప్పుడిది ఎందుకు చెప్పుకోవాల్సి వస్తుందంటే భారత పేస్ దిగ్గజం జస్‌ప్రీత్ బుమ్రా వెలుగులో హైదరాబాదీ మహమ్మద్ సిరాజ్‌కు సరైన గుర్తింపు లభించలేదు. ఇది ముమ్మాటికి నిజం. వేగం, స్వింగ్, ఫిట్‌నెస్ ఇలా ఏ రకంగా చూసినా బుమ్రా కంటే సిరాజ్ తక్కువేమి కాదు. కానీ అతడి ప్రతిభకు తగిన గుర్తింపు రాలేదని అభిమానుల ఉవాచ. 2020లో ఆస్ట్రేలియాపై బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీలో అరంగేట్రం చేసిన నాటి నుంచి తాజాగా ముగిసిన బర్మింగ్‌హామ్ టెస్టు వరకు సిరాజ్ భారత చిరస్మరణీయ విజయాల్లో కీలకమయ్యాడు. స్వింగ్‌కు వేగాన్ని జోడిస్తూ ప్రత్యర్థి బ్యాటర్ల వెన్నులో వణుకు పుట్టిస్తున్నాడు. ఇన్‌స్వింగ్, ఔట్‌స్వింగ్, వాబుల్‌సీమ్.. బంతితో మాయ చేసే 'మియాభాయ్' మరోమారు భారత్ ఆశాకిరణంగా మారాడు. బుమ్రా గైర్హాజరీలో ఆకాశ్‌దీప్‌తో కలిసి ఇంగ్లండ్ పతనంలో కీలకమైన 'డీఎస్పీ' సిరాజ్‌పై ప్రత్యేక కథనం.



మహమ్మద్ సిరాజ్.. భారత క్రికెట్‌కు దొరికిన ఆణిముత్యం! ఆటోరిక్షా నడపుకునే సాధారణ హైదరాబాదీ కుటుంబంలో పుట్టిన సిరాజ్ అంచలంచెలుగా ఎదిగిన తీరు స్ఫూర్తిదాయకం. టెన్నిస్ బాల్‌తో క్రికెట్ ప్రస్థానం మొదలుపెట్టి స్వదేశం, విదేశమన్న తేడా లేకుండా వికెట్ల వేట కొనసాగిస్తున్న నయా స్వింగ్ సుల్తాన్ సిరాజ్. ఇప్పటి వరకు భారత్ తరపున 38 టెస్టులాడిన సిరాజ్ 30.95 సగటుతో 109 వికెట్లు తీశాడు. ఇందులో నాలుగుసార్లు 5 వికెట్లు, 6 సార్లు 4 వికెట్ల ప్రదర్శన కనబరిచాడు. బుమ్రాతో కలిసి ఆడినప్పుడు 33.82 సగటు కనబరిచిన అతడు.. బుమ్రా లేని టెస్టుల్లో ఏకంగా 25.20 సగటుతో వికెట్లు నేలకూల్చాడు. ఇక్కడే స్పష్టమైన తేడా కనిపిస్తున్నది. బుమ్రా నీడలో సిరాజ్ ప్రతిభ వెలుగులోకి రాలేదన్నది. కొత్త బంతితో నిప్పులు చెరిగే సిరాజ్.. బుమ్రాకు ఏ మాత్రం తగ్గకుండా వికెట్లు తీసిన తీరు అంకెల్లో తేటతెల్లమవుతున్నది. బుమ్రాపై అతిగా ఆధారపడే టీమ్‌ఇండియా మేనేజ్‌మెంట్‌కు తానున్నానంటూ సిరాజ్ మరోమారు చెప్పకనే చెప్పాడు. ఇదిలాఉంటే స్పిన్‌కు సహకరించే స్వదేశీ పిచ్‌లపై అంతగా ప్రభావం చూపని ఈ హైదరాబాదీ విదేశాల్లో టీమ్‌ఇండియాకు ఆయువుపట్టుగా నిలుస్తున్నాడు. ఇప్పటి వరకు అతను తీసిన వికెట్లలో అధిక భాగం (90 వికెట్లు) విదేశాల్లోవే కావడం విశేషం.

ఆపత్కాలంలో ఆపద్బాంధవుడిగా.. : కెప్టెన్ బౌలర్‌గా ముద్రపడ్డ సిరాజ్ ప్రత్యర్థి బ్యాటర్లకు ఎప్పుడూ కొరకరాని కొయ్యే. అలుపెరగకుండా బౌలింగ్ చేయడంలో అందరికంటే ముందుండే అతడు తనదైన రోజున బ్యాటర్లను గడగడలాడిరచడంలో ముందుంటాడు. ఇంగ్లండ్‌తో రెండో టెస్టుకు వేదికైన ఎడ్జ్‌బాస్టన్‌లో సిరాజ్ ఆరు వికెట్ల ప్రదర్శన చరిత్రలో నిలిచిపోయే సందర్భం. నిర్జీవమైన పిచ్‌పై బుల్లెట్ లాంటి బంతులు సంధిస్తూ సిరాజ్.. ఇంగ్లండ్ నడ్డివిరిచాడు. వికెట్లను గిరాటేయడమే లక్ష్యంగా ఈ హైదరాబాదీ సంధించిన స్వింగ్ బంతులకు ఇంగ్లండ్ దగ్గర సరైన సమాధానం లేకపోయింది. తొలి ఇన్నింగ్స్‌లో వరుస బంతుల్లో దిగ్గజ రూట్‌తో పాటు ప్రమాదకర స్టోక్స్‌ను సిరాజ్ ఔట్ చేసిన తీరు నభూతో నభవిష్యత్. లెగ్‌సైడ్ ఊరించే బంతితో రూట్‌ను బోల్తా కొట్టించిన సిరాజ్..సూపర్ బౌన్సర్‌తో స్టోక్స్‌ను గోల్డెన్‌డక్‌గా పెవిలియన్ పంపాడు.

ఇన్నేండ్ల టెస్టు కెరీర్‌లో స్టోక్స్ తొలిసారి డకౌట్‌గా వెనుదిరిగిన క్షణం అభిమానులు మరిచిపోలేనిది. ఇంగ్లండ్ గడ్డపై ఇన్నేండ్లుగా ఊరిస్తున్న ఐదు వికెట్ల ప్రదర్శనను సొంతం చేసుకున్న సిరాజ్.. కీలకమైన రెండో ఇన్నింగ్స్‌లో ఆకాశ్‌దీప్‌నకు అండగా నిలిచిన తీరు ప్రస్తావించదగినది. బుమ్రా లేని లేటును ఏమాత్రం కనిపించకుండా టీమ్‌ఇండియా పేస్ దళానికి నాయకత్వం వహిస్తూ ఆకాశ్‌దీప్, ప్రసిద్ధ్ కృష్ణకు మార్గనిర్దేశం చేసిన పద్ధతి మరువలేనిది. అయితే ఈ అద్భుత ప్రదర్శన వెనుక సిరాజ్ మొక్కవోని దీక్ష దాగున్నది. బోర్డర్‌గవాస్కర్ సిరీస్‌లో బుమ్రా ప్రభలో పెద్దగా ఆకట్టుకోలేకపోయిన సిరాజ్ సమయం వచ్చినప్పుడల్లా సత్తాచాటుతూనే ఉన్నాడు.


గోడకు కొట్టిన బంతిలా : బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీ తర్వాత జరిగిన చాంపియన్స్ ట్రోఫీ ఎంపికలో సెలెక్టర్లు అనూహ్యంగా సిరాజ్‌ను పక్కకు పెట్టారు. పాత బంతితో బంతిని సరిగ్గా స్వింగ్ చేయడం లేదనే అపవాదుతో సిరాజ్‌కు ఏమాత్రం తలతూగని హర్షిత్ రానాను ఎంపిక చేశారు. దుబాయ్ పిచ్‌లపై రానా ప్రదర్శన చూసిన అభిమానులు ముక్కున వేలేసుకున్న పరిస్థితి. ఇక్కడే సిరాజ్ తనలో మేటి బౌలర్‌ను నిద్రలేపాడు. దేశవాళీ సీజన్ రంజీల్లో హైదరాబాద్ తరఫున బరిలోకి దిగిన సిరాజ్..విదర్భతో మ్యాచ్‌లో అదరగొట్టి తనపై వచ్చిన విమర్శలకు బంతితోనే సమాధానం చెప్పాడు. అక్కడితో ఆగకుండా ఐపీఎల్‌లోనూ గుజరాత్ టైటాన్స్ తరఫున మెరుపులు మెరిపించాడు. భారీగా పరుగులు సమర్పించుకుంటాడనే ముద్రను చెరిపేస్తూ గుజరాత్ తరఫున 15 మ్యాచ్‌ల్లో 32.93 సగటుతో 16 వికెట్లు తీశాడు. ఇందులో 151 డాట్‌బాల్స్ వేసి ఔరా అనిపించుకున్నాడు. ఇలా తన ప్రతిభకు మరిన్ని మెరుగులు అద్దుకున్న సిరాజ్.. అండర్సన్‌టెండూల్కర్ సిరీస్‌లో మెరుపులు మెరిపిస్తున్నాడు.

జాంటీ సిరాజ్.. : సిరాజ్ పేస్ బౌలర్‌గానే కాదు మెరుపు ఫీల్డర్‌గానూ మన్ననలు పొందుతున్నాడు. బర్మింగ్‌హామ్ టెస్టులో జడేజా బౌలింగ్‌లో జోష్ టంగ్ కొట్టిన షాట్‌ను ముందుకు దూకుతూ అమాంతం ఒక్కచేత్తో సిరాజ్ అందుకున్న తీరు మ్యాచ్‌కే హైలెట్‌గా నిలిచింది. 'మహమ్మద్ జాంటీ సిరాజ్' అంటూ భారత క్రికెట్ దిగ్గజ సచిన్ పొగిడిన తీరే దీనికి నిదర్శనం. మేటి ఫీల్డర్లను మరిపిస్తూ ఒక పేసర్ ఇలాంటి క్యాచ్ పట్టడాన్ని అభిమానులు ఫిదా అవుతున్నారు. సహచర హైదరాబాదీ, ఫీల్డింగ్ కోచ్ దిలీప్ శిక్షణలో రాటుదేలిన సిరాజ్ బౌలింగ్‌లోనే కాదు ఫీల్డింగ్‌లోనూ అదరగొడుతున్నాడు.



# రెండో స్థానానికి దీప్తి శర్మ..!

భారత మహిళల జట్టు ఆల్‌రౌండర్ దీప్తి శర్మ ఐసీసీ ర్యాంకింగ్స్‌లో అదరగొట్టింది. ఇంగ్లండ్ పర్యటనలో తిప్పేస్తున్న ఆమె టీ20 బౌలర్ల ర్యాంకిగ్స్‌లో రెండో స్థానానికి దూసుకెళ్లింది. గత ఆరేళ్లుగా టాప్ 10లో ఉంటున్న దీప్తి.. ఒక ర్యాంక్ ఎగబాకి టాప్ 2గా నిలిచింది. అగ్రస్థానంలో ఉన్న పాకిస్థాన్ సదియా ఇక్బాల్‌కు, దీప్తికి 8 పాయింట్ల తేడానే ఉంది. టీమిండియా విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న ఈ ఆల్‌రౌండర్‌కు కెరీర్లో ఇదే అత్యుత్తమ ర్యాంక్ కావడం విశేషం. పేసర్ రేణుకా సింగ్ 6లో, రాధా యాదవ్ 18లో, తెలుగమ్మాయి అరుంధతి రెడ్డి 11 స్థానాలు మెరుగుపరచుకొని 43వ ర్యాంక్‌లో కొనసాగుతున్నారు. గత కొంత కాలంగా అంతర్జాతీయ క్రికెట్‌లో దీప్తి నిలకడగా రాణిస్తోంది. ఈమధ్యే ముక్కోణపు వన్డే సిరీస్ గెలుపొందడంలో ముఖ్య భూమిక ఆమెదే. అనంతరం ఇంగ్లండ్ పర్యటనలో కూడా దీప్తి బ్యాటుతో, బంతితో చెలరేగిపోతోంది. మూడో టీ20లో మూడు వికెట్లు తీసిన భారత స్టార్ టీ20ల్లో తన ర్యాంక్‌ను మెరుగుపరచుకుంది. ఇంగ్లండ్ బౌలర్లలో ఇసీ వాంగ్ 57వ, లారెన్ ఫిలర్ 68వ ర్యాంక్‌లో కొనసాగుతున్నారు. టాప్ 20లో నలుగురు : బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో భారత వైస్ కెప్టెన్ స్మృతి మంధాన టాప్ 5లో చోటు దక్కించుకుంది. ఇంగ్లండ్ గడ్డపై పరుగుల వరద పారిస్తున్న మంధాన మూడో ర్యాంక్ కైవసం చేసుకుంది. మిడిలార్డర్ బ్యాటర్ జెమీమా రోడ్రిగ్స్ 12వ స్థానంలో ఉండగా ఈమధ్యే పునరాగమనం చేసిన షఫాలీ వర్మ 13, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 15 వ స్థానంలో ఉన్నారు.



# ప్రమాదంలో రితికా హుడా కెరీర్..!

భారత రెజ్లింగ్‌లో భావి తారగా ప్రశంసలు అందుకుంటున్న రితికా హుడా కెరీర్ ప్రమాదంలో పడిరది. దేశంలో తొలి అండర్ -23 ఛాంపియన్‌గా చరిత్ర సృష్టించిన రీతికా .. అనూహ్యంగా డోప్ పరీక్షలో పట్టుబడిరది. ఆసియా ఛాంపియన్‌షిప్స్ ముందు మార్చి 15న నిర్వహించిన టెస్టులో ఆమె విఫలం అయింది. రితికా మూత్ర నమూనాలో నిషేధిత ఎస్ 1 అనబాలిక్ ఆండ్రోజెనిక్ స్టిరాయిడ్స్ ఉన్నట్టు గుర్తించారు. దాంతో, జాతీయ డ్రగ్స్ నిరోధక సంస్థ నాడా ఆమెపై నాలుగేళ్ల నిషేధం విధించే అవకాశముంది. కానీ, ప్రస్తుతానికైతే ఏడాది సస్పెన్షన్‌తో సరిపెట్టింది. సీనియర్ స్థాయికి చేరువైన రితికా డోప్ పరీక్షలో దొరికిపోవడం భారత్‌కు పెద్ద షాక్. ఈ ఏడాది చివర్లో జరుగబోయే వరల్డ్ ఛాంపియన్‌షిప్స్‌లో ఆమె పాల్గొనడం సాధ్యంకాకపోవచ్చు. అయితే.. రెజ్లర్ మాత్రం తానేమీ తప్పు చేయలేదని చెబుతోంది. 'నాకు నిషేధం గురించి విషయం తెలియదు. నేను ఏ పొరపాటు చేయలేదు. విచారణలో నాడా అధికారులకు, రెజ్లింగ్ సమాఖ్యలకు పూర్తిగా సహకరిస్తాను. ప్రస్తుతం నేను ఇంతకంటే ఏమీ చెప్పలేను. డోప్ టెస్టులకు మరొకసారి (బీ శాంపిల్) శాంపిల్ ఇవ్వాలని అనుకుంటున్నా' అని రీతికా పీటీఐతో అంది. పారిస్ ఒలింపిక్స్‌లో 76కిలోల విభాగంలో విఫలమైన రితికా.. ఆసియా ఛాంపియన్‌షిప్స్‌లో వెండి పతకం సాధించింది. ఆ తర్వాత మంగోలియాలో జరిగిన యూడబ్ల్యూడబ్ల్యూ ర్యాంకిగ్ సిరీస్‌లోనూ సత్తా చాటి గోల్డ్ మెడల్ కొల్లగొట్టిందీ యంగ్‌స్టర్.

# మల్డర్ విధ్వంసం... జింబాబ్వే విలవిల...!

## ఇరవై ఏళ్లలో అది పెద్ద ఓటమి..!

ఈమధ్యే ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ విజేతగా అవతరించిన దక్షిణాఫ్రికా జైత్రయాత్ర కొనసాగుతోంది. లార్డ్స్ లో ఆస్ట్రేలియాకు షాకిచ్చిన సఫారీలు కొత్త సీజన్‌లోనూ తమకు తిరుగులేదని చాటుతున్నారు. ఇప్పటికే తొలి టెస్టులో జింబాబ్వేను చిత్తుచేసిన ప్రొటీస్ జట్టు.. రెండో మ్యాచ్‌లోనూ భారీ విజయం సాధించింది. వియాన్ మల్డర్ (367 నాటౌట్) బ్యాటుతో, బంతితో చెలరేగగా.. ఇన్నింగ్స్ 236 పరుగుల తేడాతో గెలుపొందింది. దాంతో, ఆతిథ్య జట్టు రెండు టెస్టుల సిరీస్‌లో వైట్‌వాష్‌కు గురైంది. పరుగుల పరంగా చూస్తే ఈ 20 ఏళ్లలో జింబాబ్వేకు ఇదే అతిపెద్ద ఓటమి కావడం విశేషం. సుదీర్ఘ ఫార్మాట్‌లో దక్షిణాఫ్రికా విజయపరంపర కొనసాగిస్తోంది. జింబాబ్వే పర్యటనలో రికార్డు విజయంతో సిరీస్‌లో ముందంజ వేసిన సఫారీ జట్టు రెండో మ్యాచ్‌లో ఏకపక్షంగా గెలుపొంది క్లీన్‌స్వీప్ చేసింది. రెండు టెస్టుల్లోనూ సమిష్టిగా విఫలమైన జింబాబ్వే భారీ తేడాతో సిరీస్ కోల్పోయింది. బులవాయోలో జరిగిన రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో రికార్డు




ట్రిపుల్ సెంచరీతో చెలరేగిన వియాన్ మల్డర్(367 నాటౌట్) జట్టుకు భారీ స్కోర్ అందించాడు. 626 వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్ చేసిన దక్షిణాఫ్రికా కెప్టెన్ నమ్మకాన్ని నిలబెడుతూ బౌలర్లు ప్రత్యర్థి బ్యాటర్ల భరతం పట్టారు. స్పిన్నర్ ప్రెనలెన్ సుబ్రయెన్ ధాటికి జింబాబ్వే 170కే కుప్పకూలి ఫాలో ఆన్ ఆడిరది. రెండో ఇన్నింగ్స్‌లో పేసర్ కార్బిన్ బాష్ ఆదిలోనే ఆతిథ్య జట్టును దెబ్బకొట్టాడు. అయితే.. నిక్ వెల్ష్(55), కెప్టెన్ క్రెగ్ ఇర్విన్(49)లు కీలక భాగస్వామ్యంతో జట్టును ఆదుకునే ప్రయత్నం చేశారు. కానీ, బాష్ విజృంభణతో జింబాబ్వే వరుసగా వికెట్లు కోల్పోయింది. తనక చివంగను ముత్తుస్వామి ఔట్ చేయడంతో దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ 236 పరుగులతో విక్టరీ కొట్టింది. ఈ సిరీస్‌లో విశేషంగా రాణించిన సఫారీ సారథి మల్డర్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డులు లభించాయి.

# వింబుల్డన్‌లో టాప్ సీడ్స్‌కు ఎదురన్నదే లేదూ..!

టైటిల్‌కు మరింత చేరువైన సబలెంక.. తొలిసారి సెమీస్‌లో అమెరికా స్టార్ తుది దశకు చేరిన వింబుల్డన్ లో టాప్ సీడ్స్‌కు ఎదురన్నదే లేకుండా పోయింది. అంచనాలును అందుకుంటూ పురుషుల సింగిల్స్‌లో టేలర్ ఫ్రిట్జ్, మహిళల సింగిల్స్‌లో అరీనా సబలెంకా అలవోకగా సెమీస్ బెర్తు సాధించారు. ఈ ఏడాది సూపర్ ఫామ్‌లో ఉన్న అమెరికా సంచలనం క్వార్టర్ ఫైనల్లో కరెన్ కచనోవ్ (రష్యా)ను ఓడిరచాడు. మ్యాచ్ మధ్యలో పాదం నొప్పి ఇబ్బంది పెట్టినా అతడు పట్టువిడువలేదు. ప్రత్యర్థిని 6-3, 6-4, 1-6, 7-6 (4)తో మట్టికరిపించి తొలిసారి ఈ గ్రాస్ కోర్ట్ గ్రాండ్‌స్లామ్ సెమీస్‌కు దూసుకెళ్లాడు. నిరుడు యూఎస్ ఓపెనర్ రన్నరప్ అయిన ఫ్రిట్జ్ వింబు ల్డన్‌లోనూ టైటిల్‌కు మరింతగా సమీపించాడు. క్వార్టర్ ఫైనల్లో తొలి సెట్‌ను సునాయసంగా గెలుచుకున్న అమెరికా స్టార్.. రెండో సెట్‌లోనూ 17వ సీడ్ కరెన్‌కు ఛాన్స్ ఇవ్వలేదు. అయితే.. మూడో సెట్‌లో పుంజుకున్న కరెన్ 6-1తో ఫ్రిట్జ్‌కు షాకిచ్చాడు. నిర్ణయాత్మక నాలుగో సెట్‌లో ఒక్క పాయింట్ తేడాతో పైచేయి సాధించిన అతడు సెమీస్ చేరుకున్నాడు. ఫైనల్ బెర్త్ కోసం డిఫెండిరగ్ ఛాంపియన్ అల్కరాజ్ లేదా అన్‌సీడెడ్ కామ్ నొర్రీతో తలపడనున్నాడు.

మహిళల విభాగంలో ఫేవరేట్ అయిన సబలెంకా తన మార్క్ ఆటతో లారా సీగెముండ్‌కు చెక్ పెట్టింది. పదునైన సర్వ్‌లు, బలమైన షాట్లతో విరుచుకుపడిన బెలారస్ భామ వరుసగా మూడోసారి సెమీఫైనల్లో అడుగుపెట్టింది. ఆద్యంతం హోరాహోరీగా సాగిన పోరులో సబలెంకా 4-6, 6-2, 6-4తో లారాను ఓడిరచింది.





Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in